జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 31 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 67 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



## నక్సలిజం దాదాపు అంతమైంది

- మిగిలినవారు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- నక్సల్స్ అందరూ ఆయుధాలు వీడి జనజీవనంలో కలవాల్సిందే
- నక్సల్స్ రహిత దేశంగా భారత్‌ను మార్చాం
- కాంగ్రెస్ 60 ఏళ్లు అధికారంలో ఉన్నా ఆదివాసీల జీవితాల్లో మార్పు రాలేదు

# 2029 నాటికి అందరికీ ఇస్తాం



- పేదల కోసం మరో 17 లక్షల ఇళ్లు..
- నాయుడుపేటలో లబ్ధిదారుల ఇళ్లలో అట్టహాసంగా గృహప్రవేశాలు
- లబ్దిదారుల చేతికి ఇంటి తాళాలు అందజేసిన సీఎం చంద్రబాబు
- మత్స్యకారులకు నష్టం వాటిల్లకుండా కలెక్టర్లకు బాధ్యతలు అప్పగింత
- ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేస్తా
- గత పాలకులు మూడు ముక్కలాటతో రాజధానిని ముక్కలు చేశారు

**అమరావతి**

ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ 2029 నాటికి ఇల్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రతి పేద కుటుంబానికి శాశ్వతంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలనేదే కూటమి సర్కార్ సంకల్పమని తెలిపారు. తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పుదూరులో టిడ్కో గృహాల గృహ ప్రవేశ కార్యక్రమంలో సీఎం ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందించారు. టిడ్కో గృహాల వద్ద ఏర్పాటు చేసిన పార్కు, వాకింగ్ ట్రాక్, ఇతర మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాంతాల్లో 2 లక్షల 50 వేల 893 గృహాలను ప్రభుత్వం అందించింది. జీం3 విధానంతో సకల హంగులు, పూర్తి నాణ్యతతో ఈ ఇళ్లను నిర్మించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, - మిగతా3లో



# అజ్ఞాతంలో ఎవరూ లేరు

- మావోయిస్టుల నుంచి భారీ డంప్ స్వాధీనం: డీజీపీ
- మావోయిస్టుల లొంగుబాటుపై వివరాలు వెల్లడించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- జనజీవన స్రవంతిలో కలవాలని ఇప్పటికే మావోయిస్టులకు పిలుపునిచ్చామని పలువురు కీలక నేతలు లొంగిపోయారని వెల్లడి

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు మావోయిస్టు ఫ్రీ స్టేట్‌గా మారిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టుల ఉనికి లేకుండా చేయాలని తీసుకున్న నిర్ణయం - మిగతా3లో



## సైనికులకు న్యాయం సులభంగా అందాలి

- వాళ్లు రెండు యుద్ధాలు చేసే పరిస్థితి తీసుకురావద్దు: సీజేఐ
- కేంద్రపాలిత ప్రాంతం లేహ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్
- ఈ క్రమంలో దేశ సైనికుల గురించి కీలక వ్యాఖ్యలు
- సైనికులకు మెరుగైన న్యాయ సదుపాయం కల్పించాలన్న సీజేఐ

## నామినేషన్లు దాఖలు చేసిన స్టాలిన్, విజయ్

- చెన్నైలోని కొలతూరు నియోజకవర్గం నుంచి మరోసారి పోటీకి సిద్ధమైన స్టాలిన్
- సోమవారం నామినేషన్ దాఖలు చేసిన ముఖ్యమంత్రి
- టీవీకే అధినేత విజయ్ కూడా నామినేషన్ దాఖలు



# అసోంలో ఒకప్పుడు అస్థిరత, అశాంతి

- గత దశాబ్ద కాలంలో అన్నీ మారిపోయాయ్
- అసోంలో బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడిన ప్రధాని మోదీ
- కాంగ్రెస్ దుష్పరిపాలన గురించి తొలిసారి ఓటు వేస్తున్న వారికి తెలియజేయాలని వెల్లడి
- 'రాష్ట్ర అభివృద్ధికి శాంతి పునాది'
- బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం శాంతి స్థాపన కోసం కృషి చేయడంతో పరిస్థితులు మారాయి





## ఏప్రిల్ 1 నుంచి జనగణన

- సహజీవన జంటలకు కుటుంబ హోదా ఇవ్వనున్న కేంద్రం
- 2026 ఏప్రిల్ 1 నుంచి జరగనున్న తొలి దశ జనగణన
- ఈ ప్రక్రియలో అన్ని రకాల ప్రజల సందేహాలను తీర్చడానికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్

## సరైన పత్రాల్లేని 193 బస్సులపై

# కేసులు నమోదు




- రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన తనిఖీలు
- రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**అమరావతి**

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని, ఇష్టానుసారంగా వాణిజ్య సరుకులు తీసుకెళ్తున్న, అధిక లోడ్‌తో నడుస్తున్న ప్రైవేట్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. ఈమేకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 976 బస్సులను తనిఖీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. సరైన పత్రాలు లేని 193 బస్సులపై - మిగతా3లో



## బీజేపీ, ఎల్‌డీఎఫ్ కుమ్మక్కు వల్లే శబరిమలపై మోదీ మౌనం

- ఎన్నికల్లో కలిసొచ్చే మతపరమైన అంశాలపైనే ప్రధాని మాట్లాడుతారు
- శబరిమలలో ఏం జరిగిందో మోదీ మర్చిపోయారు
- అయ్యప్ప ఆలయం బంగారం స్థానంలో ఇత్తడిని పెట్టారు
- ఎల్‌డీఎఫ్‌తో రహస్య అవగాహన వల్లే మౌనం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# పార్టీల మార్పులు తప్పవా

- ఎవరికైతే ఎక్కడ అవకాశాలు కనిపించాయో, వారు ఆ దిశగా అడుగులు వేసిన పరిస్థితి ఏర్పడింది
- టీడీపీ , జనసేన, వైసీపీ ఇలా ఏ పార్టీలో చూసినా ఎన్నికల ముందు మార్పులు కనిపిస్తూనే ఉంటాయి.
- రాబోయే ఎన్నికల నాటికి ఈ మార్పులు మరింత వేగంగా జరుగుతాయని పరిశీలకుల అంచనా
- ముఖ్యంగా నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో, రాజకీయ నాయకులకు మరింత స్వేచ్ఛ లభించనుంది




**విజయవాడ**

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నాయకుల పాత్ర మరింత కీలకంగా మారుతున్నది. గత ఎన్నికల సమయం లోనే చాలా మంది నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పార్టీలను మార్చడం కనిపించింది. ఎవరికైతే ఎక్కడ అవకాశాలు కనిపించాయో, వారు ఆ దిశగా అడుగులు వేసిన పరిస్థితి ఏర్పడింది. టీడీపీ , జనసేన, వైసీపీ ఇలా ఏ పార్టీలో చూసినా ఎన్నికల ముందు మార్పులు కనిపిస్తూనే ఉంటాయి. గెలిచిన వారు తమ స్థాయిని పెంచుకోగా, ఓడిన వారు కొత్త అవకాశాల కోసం మళ్లీ రాజకీయ సమీకరణలను పరిశీలిస్తున్నారు. రాబోయే ఎన్నికల నాటికి ఈ మార్పులు మరింత వేగంగా - మిగతా3లో

# అజ్ఞాతంలో ఎవరూ లేరు

-మొదటిపేజీ తరువాయి

మేరకు ఒకరోజు ముందే తాము ఆ లక్ష్యాన్ని చేరుకోగలిగామని వెల్లడించారు. ఈ ప్రయత్నంలో పలుచోట్ల ఎదురుకాల్పులు, లొంగుబాట్లు జరిగాయని ఇంక అరెస్టులు కూడా చేశామని విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. నేటితో వామపక్ష తీవ్రవాదం రాష్ట్రంలో ముగింపు దశకు వచ్చిందని పేర్కొన్నారు. ఎస్ఐబీ, ఇంటలిజెన్స్, ప్రత్యేక బృందాలు ఇందుకోసం చాలా బాగా పని చేశాయంటూ వారిని డీజీపీ ప్రశంసించారు. మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో రావాలని తాము పిలుపు ఇచ్చామని ఇందుకు స్పందించి సీనియర్ మావోయిస్టు నాయకుడు, కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణరావు అలియాస్ సురేష్ సహా మరో ఎనిమిది మంది లొంగిపోయారని వెల్లడించారు. వారి నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకుమని, లొంగిపోయిన వారికి స్వాగతం పలుకుతున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూస్తామని డీజీపీ తెలిపారు. గత ఏడాది కాలంగా మావోయిస్టు వ్యతిరేక పోరాటంలో ఏపీ పోలీసులు అద్భుత విజయాలు సాధించారని డీజీపీ వివరించారు.

రూ.20 వేలు వంతున రివార్డు: సుమారు 36 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో పనిచేసిన సీనియర్ నేత, కేంద్ర కమిటీ సభ్యులు, ఏవోబీ స్పెషల్ జోనల్ కార్యదర్శి చెల్లూరి నారాయణరావుతో పాటు కంపెనీ కమాండర్ కొరతం లచ్చు, ఏరియా కమిటీ సభ్యురాలు పోడియం రాజే సహా కీలక సభ్యులు తుపాకీ వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. అగ్రనేత సురేష్‌కు రూ.25 లక్షలు రివార్డు ఉందని, కొరతం లచ్చుకు రూ.5 లక్షలు, నలుగురు ఏరియా కమిటీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు, మిగిలిన ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున రివార్డులున్నట్లు తెలిపారు. వీరందరికీ తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.20 వేల నగదును అందించారు.

"లొంగుబాటు సమయంలో పోలీసులు అత్యాధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 1-ఇన్సాస్, 2-బీజీఎల్?లు, రైఫిళ్లు సహా మొత్తం 19 ఆయుధాలు



ఉన్నాయి. గత ఏడాది కాలంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనలో పోలీసులు విశిష్ట విజయాలు సాధించారు. ముగ్గురు సెంట్రల్ కమిటీ సభ్యులు హిడ?మ, గాజర్ల రవి, మెట్టూరి జోగారావు సహా మొత్తం 18 మంది కేడర్ ఎదురుకాల్పుల్లో చనిపోయారు."- హరీష్ కుమార్ గుప్తా, డీజీపీ కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో మావోయిస్టుల కుట్రలను భగ్నం చేసి 50 మంది దళ సభ్యులను అరెస్టు చేశామన్నారు. గతేడాది 18 మంది మృతి చెందగా, 81 మంది అరెస్టయ్యారని 106 మంది పోలీసుల ముందు లొంగిపోయారని తెలిపారు. రాష్ట్రంలో మావోయిస్టుల సంఖ్యను సున్నాకి తగ్గించగలిగామని ఏపీకి చెందిన వారు ఇతర రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉన్నా వారి సంఖ్య ఒకరిద్దరికి మించి లేదని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీలు ఎన్.మధుసూదన్ రెడ్డి, మహేష్ చంద్ర లడ్డా, పీహెచ్‌డీ రామకృష్ణ సహా ఇతర ఉన్నతాధికారులను ప్రశంసించారు.

నాకెవరూ శత్రువులు లేరు: మారిన కాలంతో పాటు మావోయిస్టు పార్టీ తమ సిద్ధాంతాలను మార్చుకోలేదని అందుకే ప్రజల మద్దతు కోల్పోయి దెబ్బతిందని డీజీపీ ఎదుట లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు, మావోయిస్టు సీనియర్ నాయకుడు చెల్లూరి నారాయణరావు తెలిపారు. లొంగిపోయిన అనంతరం మీడియాతో తన స్పందనను తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామానికి చెందిన తాను 1990లో ఉద్దానం ప్రాంతంలో ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితుడై పీపుల్స్ వార్ పార్టీలో చేరినట్లు తెలిపారు. దాదాపు గత 35 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నానని అన్నారు. మిలటరీ ఆపరేషన్స్‌లోను ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో కీలకంగా వ్యవహరించానని ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఎదుగుదలలో పనిచేసినట్లు చెప్పారు. సుదీర్ఘ కాలం తర్వాత ఆయుధాన్ని వీడి బయటకు వచ్చానని అన్నారు. ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు పల్లె పల్లెకూ చేరడంతో ప్రజల ఆలోచనా విధానం మారిందని దానికి అనుగుణంగా మావోయిస్టు పార్టీ మారకపోవడమే ఉద్యమం కనుమరుగవ్వడానికి ప్రధాన కారణమంగా అభివర్ణించారు. సాయుధ పోరాటాన్ని వీడి, ఇకపై ప్రజాస్వామ్యబద్ధంగా తన కార్యకలాపాలు సాగిస్తానని స్పష్టం చేశారు. "గతంలో పార్టీ నిర్ణయాల మేరకు జరిగిన కొన్ని ఘటనల్లో పాల్గొన్నాను. ఎవరిపైనా నాకు వ్యక్తిగత శత్రుత్వం లేదు. నేను పాల్గొన్న హింసాత్మక ఘటనల పట్ల విచారం వ్యక్తం చేస్తున్నా. హిడ్మా ఎన్‌కౌంటర్ ఘటన ఒక్కటే పార్టీ దెబ్బతినడానికి కారణం కాబోదు. సరైన సమయంలో సరైన రాజకీయ నిర్ణయాలు తీసుకోకపోవడమే అసలు లోపం."

# రాజధాని మార్పు సాధ్యం కాదా...

**గుంటూరు :** రాజధానికి చట్టబద్ధత కల్పించేందుకు తీర్మానం చేసింది ఏపీ అసంబ్లీ. కేంద్రం కూడా విభజన చట్టంలో పెట్టేస్తుంది. అంత వరకూ బాగానే ఉంది. కానీ జగన్ సీఎం అయితే రాజధానిని మార్చలేరన్న ప్రచారం మాత్రం అవాస్తవం. మన దేశంలో అమలు చేసినవే చట్టాలు. అమలు చేయకూడదనుకుంటే..దాని కోసం పాలకులు ఎన్నో మార్గాలు వెదుకుతారు. రాజధాని విషయంలో చట్టబద్ధత ఉంటే ఇక మార్పు అసాధ్యం అనుకోవడం అమాయకత్వమే అవుతుంది. వ్యవస్థలను ఎలా వాడుకోవాలో, చట్టాల్లోని లొసుగులను ఎలా వెతకాలో తెలిసిన పాలకులకు ఏదీ అసాధ్యం కాదు.విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చినంత మాత్రాన అది శాశ్వతం అయిపోదు. చట్టాలు అనేవి పాలనను క్రమబద్ధం చేయడానికి ఉంటాయి కానీ, పాలకుల పట్టుదలను అడ్డుకోలేవు. గతంలో మూడు రాజధానులు అనే ప్రతిపాదన తెచ్చినప్పుడు, అమరావతిని తీసేస్తున్నామని వారు ఎక్కడా చెప్పలేదు. కానీ, అభివృద్ధిని ఆపేయడం ద్వారా, నిధులను మళ్లించడం ద్వారా ఆ ప్రాంతాన్ని ఒక ఎడారిగా మార్చగలిగారు. అంటే, చట్టాన్ని మార్చకపోయినా, దాని ప్రాధాన్యతను తగ్గించే నిర్వీర్య ప్రక్రియ రాజకీయంగా చాలా సులభం.ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అక్కడే అధికారం ఉంటుందనేది జగన్ చెప్పేమాట. విశాఖలోని రుషికొండపై నిర్మించిన భవనాలు కేవలం గెస్ట్ హౌస్‌లు మాత్రమే కావు, అవి ఒక సమాంతర సచివాలయానికి పునాదులు. చట్టం ప్రకారం రాజధాని అమరావతిలోనే ఉన్నా, క్యాంప్ ఆఫీస్ పేరుతో పాలకుడు విశాఖ నుంచే చక్రం తిప్పవచ్చు. జగన్ అమరావతిని రాజధానిగా కొనసాగిస్తానని ప్రకటన చేసి.. సీఎంకాగానే రాజధాని నిర్మాణానికి అవసరమైన రూ. 50 వేల కోట్ల ప్రాజెక్టును అర్ధాంతరంగా ఆపేయడం, అంతర్జాతీయ సంస్థలైన వరల్డ్ బ్యాంక్ వంటి వాటిని వెనక్కి వెళ్లేలా చేశారు. తర్వాత సీఎం అయినా ఇలా చేయరన్న గ్యారంటీలేదు.రాజధాని అంటే కేవలం భవనాలు కాదు, అది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ. ఐటీ కంపెనీలు, మౌలిక సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలు అన్నీ నమ్మకం మీద ఆధారపడి వస్తాయి. పాలకుడు మారినప్పుడల్లా రాజధాని మారుతుందన్న భయం ఉంటే ఏ పెట్టుబడిదారుడూ ఏపీ వైపు చూడడు. యువతకు ఉజ్వల భవిష్యత్తు కావాలంటే నిలకడైన పాలన, రాజధాని పట్ల స్పష్టమైన విజన్ ఉన్న నాయకత్వం అవసరం. గందరగోళం సృష్టించే ధోరణి ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే, చట్టం ఉన్నా లేకపోయినా అభివృద్ధి కుంటుపడుతుంది.అమరావతిని ఎవరూ మార్చలేరు అనే ధీమా మంచిదే. కానీ మార్చబోము .. అమరావతిని అభివృద్ధి చేస్తామని వైసీపీ ఇప్పటికీ ప్రకటించలేదు. ప్రకటించినా నమ్మే



పరిస్థితుల్లో జనం లేరు. రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలను వాడుకుని, వ్యవస్థలను మేనేజ్ చేసి, ఒక ప్రాంతాన్ని పనికిరాకుండా చేసే శక్తి అధికారంలో ఉన్న వారికి ఉంటుంది. ఆ పని గతంలో జగన్ చేశారు. వస్తే మళ్లీ చేస్తారు. రాజధాని మనుగడ అనేది కేవలం చట్టం మీద కాదు, ఆ చట్టాన్ని అమలు చేసే వ్యక్తి ఉద్దేశం మీద ఆధారపడి ఉంటుంది. ఏపీ భవిష్యత్తు నిలవాలంటే, రాజధానిని ఒక సెంటిమెంట్ గా కాకుండా 'కమిట్‌మెంట్' గా భావించే నాయకత్వం కొనసాగాల్సిన అవసరం ఉంది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్చను ప్రారంభిస్తూ గత ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచస్థాయి రాజధానిని నిర్మించాలనే సంకల్పంతో 34 వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. కానీ, జగన్ మోహన్ రెడ్డి కేవలం రాజకీయ కక్షతో రాజధానిని స్మశానంగా మార్చారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాజధానుల ముసుగులో అమరావతిని అనాథను చేశారని, రైతులను రోడ్డున పడేసిన పాపం గత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు చేస్తున్న తీర్మానం అమరావతికి రక్షణ కవచంలా మారుతుందని భరోసా ఇచ్చారు.ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ఘాటుగా స్పందించారు. అమరావతి అనేది కేవలం ఒక కులానికో, ప్రాంతానికో చెందింది కాదు.. అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం అని గర్జించారు. జగన్ సర్కార్ రాజధానిని చెరబట్టి రాష్ట్ర భవిష్యత్తును పదేళ్లు వెనక్కి నెట్టేసిందని విమర్శించారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభకు రాకుండా పారిపోయారని, కనీసం తప్పు ఒప్పుకునే ధైర్యం కూడా వారికి లేదని ఎద్దేవా చేశారు. అమరావతిని వెలుగుల జిలుగుల నగరంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చాటిచెప్పారు.ఐదేళ్ల పాలనను సైకో పాలన గా నారా లోకేష్ అభివర్ణించారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక గ్రాఫిక్స్ అంటూ అబద్ధాలు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇన్సైడర్ ట్రేడింగ్ పేరుతో బురదజల్లి, కోర్టుల చుట్టూ తిప్పి కాలయాపన చేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు అమరావతికి కేంద్రం నుంచి నిధులు రాబట్టడమే కాకుండా, చట్టబద్ధత కల్పించి ఏ శక్తీ అడ్డుకోలేని విధంగా అభివృద్ధి చేస్తామని లోకేష్ స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో అమరావతి రైతులపై జరిగిన దాడులు, అక్రమ కేసులను అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. బీజేపీ సభ్యుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి కట్టుబడి ఉందని, విభజన చట్టం సవరణ ద్వారా దీనికి మరింత బలం వస్తుందని పేర్కొన్నారు. విష్ణుకుమార్ రాజు వంటి నేతలు కూడా జగన్ ప్రభుత్వం చేసిన రాజధాని ద్రోహం ను అంకెలు, సాక్ష్యాలతో సహా వివరించారు.ఈ చర్చకు వైసీపీ హాజరుకాకపోవడం ఆ పార్టీకి పెద్ద దెబ్బగా మారింది. కూటమి నేతలు చేసిన తీవ్రమైన ఆరోపణలను తిప్పికొట్టే అవకాశం ఉన్నా, సభను బహిష్కరించడం ద్వారా వైసీపీ తన ఓటమి ని అంగీకరించినట్లయింది. తప్పు ఒప్పుకున్నట్లయింది.

## అమరావతి ఎప్పుడు ప్రారంభం అవుతుందో తెలుసా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు ఎప్పటికి పూర్తవుతాయనే దానిపై సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానంపై చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా అమరావతిలో చేపట్టిన నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయనే దానిపై సీఎ చంద్రబాబు వివరాలు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణ పనులను 2025 మే 2వ తేదీన పునఃప్రారంభించినట్లు చంద్రబాబు గుర్తు చేశారు. 2028 ఆగస్ట్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసి.. ప్రారంభోత్సవానికి మరోసారి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే అమరావతిలోని ట్రంక్ రోడ్లను మే 27, 2027 నాటి పూర్తిచేస్తామని చంద్రబాబు తెలిపారు.అమరావతి లేఅవుట్లను మే 27, 2028 నాటికి, ఏపీ అసెంబ్లీ నిర్మాణాన్ని మే 28, 2028 నాటికల్లా పూర్తిచేస్తామని చంద్రబాబు వివరించారు. అలాగే ఏపీ హైకోర్టు నిర్మాణాన్ని జూన్ 20, 2028 నాటికి.. అమరావతి ఐకానిక్ టవర్ల నిర్మాణాన్ని ఆగస్ట్ 4, 2028 నాటికి పూర్తిచేసి.. ప్రధాని మోదీని ప్రారంభోత్సానికి ఆహ్వానిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అమరావతి ప్రజా రాజధాని అని చెప్పిన చంద్రబాబు.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే చట్టబద్ధత కల్పిస్తున్నట్లు తెలిపారు.తొమ్మిది నెలల కాలంలోనే అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణాలను పూర్తి చేశామని చంద్రబాబు వివరించారు. అమరావతిలో ప్రస్తుతం 56 వేలకోట్ల రూపాయల విలువైన పనులు జరుగుతున్నాయని.. 2028 నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అమరావతిలో హింసను సృష్టించాలని ప్రయత్నించేవారికి.. అదే చివరి రోజు అవుతుందంటూ చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉంటుందని.. అది అమరావతి మాత్రమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని ఎవరూ టచ్ చేయలేరంటూ చంద్రబాబు స్పష్టం చేశారు

## 2029 నాటికి అందరికీ ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి

అనగాని, పార్థసారథి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 2.50 లక్షల మంది గృహప్రవేశాలు జరుగుతున్నాయంటే చరిత్ర అని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఇది రెండోసారి గృహప్రవేశాలు చేస్తున్నామని వెల్లడించారు. పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. 2029 వరకు ఇళ్లు లేని వారి ఇల్లు నిర్మించి ఇస్తామని తిరుపతి జిల్లాలో 15,659 ఇళ్లు నిర్మించి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 5.50 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. మట్టుత్తం డిసెంబర్‌లోపు 10 లక్షల ఇళ్లు పేదలకు కట్టించి అందజేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. "రూ.174 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తాం. గత ప్రభుత్వ నేతలు అర్బన్ కింద కేంద్రం ఇచ్చిన డబ్బులు దుర్వినియోగం చేశారు. అలానే గత ప్రభుత్వం రూ.816 కోట్లు అప్పు పెట్టింది. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లు కట్టేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం యత్నించింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వం పేదలు ఇల్లు కట్టుకోలేని పరిస్థితి కల్పించింది. చరిత్రలో వైఎస్సార్సీపీ లాంటి ప్రభుత్వాన్ని చూడలేదు. వీళ్లైతే మంచి చేయాలి విధ్వంసం పనికిరాదు. నాలుగోసారి సీఎంగా పని చేస్తున్నానంటే ఇది ప్రజాభిమానం. ప్రజలను కించపరిచేలా దుష్ప్రచారాలు చేస్తే సహించం.'

### ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం

కూటమి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని 63 లక్షల మందికి మొదటి తేదీనే పింఛన్లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నామని అలానే స్త్రీశక్తి కింద మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమం అందిస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా పోలవరాన్ని గత ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. అనకాపల్లిలో స్టీల్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని దాని ద్వారా లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. హైదరాబాద్, చెన్నై కంటే అమరావతిని నెంబర్ వన్‌లో నిలబెడతామని సీఎం చంద్రబాబు అన్నారు. సుపరిపాలన అంచేందుకు కృషి చేస్తున్నామని అలానే సాంకేతికత ఎప్పటికప్పుడు అనుసంధానం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అమరావతి రాజధానిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపామని చట్టం రూపుదాల్చాక రాజధానిని ఎవరూ కదల్చలేరని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం చుడుతున్నానని బాగా పనిచేసిన అధికారిని అభినందిస్తానని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల్లోనే అడుగుతానని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

## సరైన పత్రాల్లేని 193 బస్సులపై కేసులు నమోదు

-మొదటిపేజీ తరువాయి

కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని టోల్‌ప్లాజాలు, చెక్‌పోస్టులు కలిపి మొత్తం 16 పాయింట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంత్రి ఆదేశాలతో అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగిస్తున్నారని వెల్లడించారు. భద్రతా నియమాలను ఉల్లంఘించే వారిపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

## పార్టీలు మార్పులు తప్పవా

-మొదటిపేజీ తరువాయి

జరుగుతాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో, రాజకీయ నాయకులకు మరింత స్వేచ్ఛ లభించనుంది. ఇది ఒకవైపు పార్టీలకు కూడా అవసరం అవుతుంది. ఎందుకంటే కొత్త సీట్లు పెరిగినప్పుడు సరైన అభ్యర్థులను ఎంపిక చేయడం కీలకం అవుతుంది. అందువల్ల గెలుపు సామర్థ్యం ఉన్న నాయకులను ఆకర్షించేందుకు పార్టీలు కూడా ముందుకు రావాల్సి ఉంటుంది.గత ఎన్నికల సమయంలో టికెట్ల కోసం జరిగిన రాజకీయ మార్పులు అందరికీ గుర్తున్నాయి. చాలామంది నాయకులు తమకు టికెట్ వచ్చే అవకాశాలను బట్టి పార్టీలు మార్చుకున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు కూడా గెలుపు గుర్రాలుగా భావించిన నాయకులను ప్రత్యేకంగా ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నాయి. ఈ విధంగా ఇరువర్గాల మధ్య పరస్పర ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.ఇప్పటి పరిస్థితుల్లో ఈ ధోరణి మరింత పెరిగే అవకాశముంది. నియోజకవర్గాల పునర్విభజన వల్ల కొత్త రాజకీయ సమీకరణాలు ఏర్పడతాయి. కొత్త ప్రాంతాలు, కొత్త ఓటరు సమీకరణాలు రావడం వల్ల నాయకులు తమకు అనుకూలంగా ఉండే పార్టీలు లేదా వర్గాలను ఎంచుకునే స్వేచ్ఛ పొందుతారు. దీంతో రాజకీయాల్లో వ్యక్తిగత నిర్ణయాలకు ఎక్కువ ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంది.అయితే ఈ స్వేచ్ఛకు మరో కోణం కూడా ఉంది. నాయకులు తరచూ పార్టీలు మారడం వల్ల రాజకీయ స్థిరత్వం దెబ్బతినే ప్రమాదం ఉందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన సమయంలో కూడా ఇలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. అప్పట్లో అనేక మంది నాయకులు తమకు అనుకూలంగా పార్టీలను మార్చుకుని రాజకీయంగా కొత్త అవకాశాలను అందిపుచ్చుకున్నారు.ఇప్పుడు కూడా అదే పరిస్థితి పునరావృతం అవుతుందా లేదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కొందరు నాయకులు పార్టీ పట్ల నిబద్ధత చూపుతారా లేక వ్యక్తిగత ప్రయోజనాలను ముందుకు పెట్టుకుంటారా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజల అభిప్రాయం కూడా ఈ విషయంలో కీలకంగా మారే అవకాశం ఉంది. మరోపక్క ఇలా పార్టీలు మారిన వారికి పదవులు కట్టు పెట్టడం వల్ల కొన్ని సంవత్సరాలుగా పార్టీని నమ్ముకున్న వారి మనోభావాలు దెబ్బతింటున్నాయి. మొత్తంగా చూస్తే ప్రస్తుతం ఉన్న రాజకీయ వాతావరణం పవర్ఫుల్ నాయకులకు అనుకూలంగా మారుతోంది. ఈ అవకాశాన్ని వారు ఎలా వినియోగించుకుంటారన్నది రాబోయే రోజుల్లో స్పష్టతకు వస్తుంది. భవిష్యత్తులో రాజకీయ సమీకరణాల్లో మార్పులు తప్పవని సంకేతాలు కనిపిస్తున్నాయి.

## సిక్కోలులో దువ్వాడ రాజకీయం

**శ్రీకాకుళం : :** శ్రీకాకుళం జిల్లా రాజకీయాలు చాలా విచిత్రంగా ఉంటాయి. దశాబ్దాలుగా ఇక్కడ రాజకీయం కింజరాపు వర్సెస్ ధర్మాన ఫ్యామిలీ అన్నట్టు ఉంటుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధర్మాన.. టిడిపి అధికారంలోకి వస్తే కింజరాపు కుటుంబాల హవా ఉంటుంది. అదే చాలామంది రాజకీయ పార్టీల నేతలకు మింగుడు పడని విషయం. ఇప్పుడు అటువంటి సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు దువ్వాడ శ్రీనివాస్. ఆ రెండు కుటుంబాల మధ్య రాజకీయ అనైతిక బంధం కొనసాగుతోందని ఆయన చెబుతున్నారు. గత కొద్ది కాలంగా ఇదే విషయాన్ని పదేపదే హెచ్చరిస్తూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా ఆ రెండు కుటుంబాలకు గట్టి వార్నింగ్ ఇస్తున్నారు. దువ్వాడ శ్రీనివాస్ కు నేరుగా రాజకీయ ప్రత్యర్థి కింజరాపు ఫ్యామిలీ కాగా.. ఒకే పార్టీలో ప్రత్యర్థులు ధర్మాన సోదరులు. ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబ వ్యవహారాలతో వైసిపి సస్పెన్షన్ వేటులో ఉన్నారు దువ్వాడ శ్రీనివాస్. అయితే వైసీపీలో తన సస్పెన్షన్ కు ధర్మాన, కింజరాపు కుటుంబాలే కారణమని కోపంతో రగిలిపోతున్నారు.అయితే దువ్వాడ శ్రీనివాస్ మాత్రం విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తన మనసునిండా జగన్మోహన్ రెడ్డి ఉన్నారని చెబుతున్నారు. అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ధర్మాన సోదరులు తనను సస్పెండ్ చేయించారని చెప్పుకొస్తున్నారు. అయినా సరే పార్టీలోకి వస్తానని తేల్చి చెప్తున్నారు. జగన్ మాత్రం ఏం సినిమా హీరో అనుకుంటున్నావా అని వ్యంగ్యంగా అడుగుతున్నారు. అదే సమయంలో కింజరాపు కుటుంబం పై కూడా నోరు పారేసుకుంటున్నారు. నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ బాబాయ్ అబ్బాయిలను హెచ్చరిస్తున్నారు. తను చెప్పాలనుకున్నది చెబుతున్న దువ్వాడ శ్రీనివాస్ మాటను ఎవరు వినే పరిస్థితిలో లేరు. జగన్ పై అభిమానం కొండంత ఉంది. కానీ వైసీపీలో చోటు లేదు. ధర్మాన కుటుంబం పార్టీని నాశనం చేసిందని చెబుతున్నారు. కానీ వారు లేకుండా ఇప్పుడు జిల్లాలో పార్టీ లేదు. కింజరాపు ఫ్యామిలీ ఏం చేయలేదని చెబుతున్నారు. కానీ జిల్లాలో ఆ కుటుంబానికి మంచి ఆదరణ ఉంది. అందుకే ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ సొంత యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని కింజరాపు, ధర్మాన కుటుంబం పై ఓ రేంజ్ లో విరుచుకుపడుతున్నారు.శ్రీకాకుళం జిల్లాలో మూలపేట కోర్టు నిర్మాణం దాదాపు చివరి దశకు వచ్చింది. అయితే ఆ పోర్టు తమ ప్రభుత్వ హయాంలో జరిగిందని వైసిపి, ఇటు టిడిపి క్రెడిట్ కోసం ఆరాటపడుతున్నాయి. ధర్మాన సోదరుల నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీమూలపేట కోర్టు సందర్శనకు సిద్ధపడింది. దీంతో మళ్లీ దువ్వాడ శ్రీనివాస్ కు కోపం వచ్చింది.

# జ్ఞాన సరస్వతి పాఠశాలలో భాగవత గ్రంథాల వితరణ.

అక్షింతల రాజా ఆర్థిక సహాయంతో కార్యక్రమం నిర్వహణ.



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 30::** ప్రముఖ పాఠశాల జ్ఞాన సరస్వతి ఉపాధ్యాయులకు భాగవత గ్రంథ వితరణ, సూర్య పీఠం ట్రస్టు 30-3-26 గోకవరం సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో సుప్రసిద్ధ విద్యా కేంద్రం జ్ఞాన సరస్వతి పాఠశాల ఉపాధ్యాయులకు భాగవత గ్రంథ వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు మాట్లాడుతూ ప్రస్తుత మానవ సమాజంలో విద్యావంతుల,విద్యాధికుల సంఖ్య వృద్ధి చెందుతున్నప్పటికీ దానికి సమాంతరంగా నేం ాలు,గోరా లు,మోసాలు, కుట్రలు,అన్యాయాలు,యుద్ధాల సంఖ్య కూడా పెరుగుతుందని దీనికి కారణం ఆధ్యాత్మిక స్పర్శ లేని మెటీరియల్ విద్యా విధానం మాత్రమేనని,ఎప్పుడైతే లౌకిక విద్యతో పాటుగా ధార్మిక విలువలతో కూడిన ఆధ్యాత్మిక విద్యను మేళవించి విద్యార్థులకు బోధిస్తారో అప్పుడు సమాజంలో మేధావులతో పాటుగా మహాత్ములు కూడా ఉద్భవిస్తారని అన్నారు.దీనిని సాధించాలి అనే లక్ష్యంతోనే విద్యా వ్యవస్థకు మూల స్తంభాలైన ఉపాధ్యాయులకు ఆధ్యాత్మిక గ్రంథాలు వితరణ కార్యక్రమాన్ని లక్షలాది రూపాయలు వెచ్చించి సూర్య పీఠం స్థలదాత అక్షింతల రాజా ఆర్థిక సహాయంతో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జ్ఞాన సరస్వతి స్కూల్ చైర్మన్ కంచర్ల ప్రకాష్ కి, ఫౌండర్ డైరెక్టర్ బొడ్డేటి సురేష్ కి ట్రస్ట్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోసపాటి సుబ్బారావు, పిల్లంగోరు పాపారావు, నంగినీడి రాంబాబు, దేవిశెట్టి చక్కరావు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ యాదవ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన మీజ రామ సుబ్బారెడ్డి

# ధన్నవాడలో పుట్టువెంట్రుకల వేడుకలో పాల్గొన్న రామసుబ్బారెడ్డి, గిరిధర్ రెడ్డి

సుధాకర్ యాదవ్ ఇంట పుట్టువెంట్రుకల కార్యక్రమం ఘనంగా నిర్వహణ

ధన్నవాడలో పుట్టువెంట్రుకల వేడుకకు హాజరైన వైసీపీ నాయకులు

సుధాకర్ యాదవ్ కుటుంబాన్ని కలసి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు

**మార్చి 29 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం :**మైలవరం మండల పరిధిలోని ధన్నవాడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సుధాకర్ యాదవ్ కుటుంబంలో జరిగిన పుట్టువెంట్రుకల కార్యక్రమం సందర్భంగా పలువురు పార్టీ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామ సుబ్బారెడ్డి, గిరిధర్ రెడ్డి వచ్చి సుధాకర్ యాదవ్ కుటుంబ సభ్యులను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధన్నవాడకు చెందిన సుధాకర్ యాదవ్ కుటుంబ సభ్యులు రాజేష్ యాదవ్, చిన్న సూరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టువెంట్రుకల కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

# కాలనీలో కరెంటు సమస్య తీర్చిన జనసేన పార్టీ నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి పట్టణంలో గత కొద్ది రోజుల నుండి అమ్మ భవాని గుడి దగ్గర బీసీ కాలనీలో కరెంటు తీగలు ప్రజలకు ఇబ్బంది కలిగేటట్లు కిందికి పడుతుంటే దీన్ని గమనించిన జనసేన పార్టీ నాయకులు కరెంటు అధికారి మధుసూదన్ తెలియజేయగా వెంటనే స్పందించిన కరెంటు ఏఈ మధుసూదన్ మీ సమస్య ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించేందుకు ముందుంటానని అడిగిన వెంటనే విద్యుత్ స్తంభాలు పంపించారు సోమవారం కాలనీలో విద్యుత్ స్తంభాలు అమర్చినందుకు కాలనీవాసులు జనసేన పార్టీ నాయకులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భోగేశ్వర దేవాదాయ కమిటీ మెంబర్ జనసేన పార్టీ నాయకుడు వడ్డే రాము కత్రిమల సుబ్బు కుల్లయప్ప శివ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్.కే.పి కళాశాలలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య



**గుంతకల్లు మార్చి 30 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) గుంతకల్లులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు ఎక్కువగా ఉ న్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థుల కోసం చల్లని నీళ్ల అందుబాటులోకి తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డిగ్రీ ద్వితీయ సంవత్సరం బీఎస్సీ వ మ్యాథ్స్ చదువుతున్న బి. శిరీష తో రి బ్బన్ కటింగ్ ద్వారా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులం దరూ కూడా గంటకొకసారి నీళ్లు తా గండి. ఎవరు కూడా డిహైడ్రేషన్కు గురి కాకుండా చూసుకోవాలని విద్యార్థులకు సూ చించారు. ఈ చలివేంద్రా న్ని జాగ్రత్తగా అందరూ ఉపయోగించుకునేలా చేయాల్సిన బాధ్యతను బి. శిరీష కు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవిశంకర్ శర్మ, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ జమీలా బీబీ, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆర్. నాగరాజు ఇతర అధ్యాపకులు అధ్యాప కేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వందల డప్పులు,వేలాది మందితో డా.బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం



**మార్చి 30 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి) :** ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను వందల డప్పుల మోతలతో, వేలాది జనంతో ఎమ్మిగనూరు పట్టణం దద్దరిల్లేలా దళిత, గిరిజనుల ఐక్యతను ప్రదర్శిస్తూ భారీ ఊరేగింపును ప్రదర్శించాలని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ దళిత, గిరిజనులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలి రావాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ యస్.దేవ సహాయం, కోర్ కమిటి సభ్యులు ఎల్.ఐ.సి. భాస్కర్, జి.ఆనంద్ చైతన్య మాదిగ, కదిరికోట ఆదెన్న, టీచర్ ఆంకంటి భాస్కర్ లు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని కెవిపిఎస్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ డాక్టర్ ఎర్రకోట సంకుల మహా లింగప్ప బుడగ జంగం అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జయంతి ఉత్సవ కమిటి సభ్యులు, ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ కోఆర్డినేటర్స్, వివిధ గ్రామాల నుండి వ ాల,మాదిగ, బేడ, బుడగ జంగాలు, ఎస్టీ ఎరుకల సామాజిక వర్గాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సవ ావేశంలో నాయకులు మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ జ యంతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో గత 15 స ంవత్సరములుగా భారత రాజ్యాంగ నిర్మాత,డా.బి.ఆర్. అ ంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్విరామంగా ని ర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం పార్టీలకతీతంగా ని ర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ మేధావి, అస్తమించని మేధా సూర్యుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఘన నివాళులర్పించడానికి వేలాది మంది సమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలో మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో జయంతోత్సవ సభ ఉంటుందన్నారు. ముందుగా పట్టణంలోని ఎం.బి. చర్చి దగ్గర, కలుగొట్ల రోడ్డు, ఆది ఆంధ్ర పాఠశాల నుండి వందలాది డప్పులతో దరువు, కర్ర సాము విన్యాసాలు, యువకుల చేత భారీ ఎత్తున నీలి ర్యాలీ సభా స్థలం వరకు కొనసాగుతుందన్నారు. కావున ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ లు యం. సురేష్ వరప్రసాద్, మాల రాజా రమేష్, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాలహర్వి దావీదు, ఆర్ అండ్ బి సూపర్ వైజర్ ప్రభు కుమార్,సభ్యులు యస్. రాజు, గంజహల్లి మహదేవ్, సప్పోగు తిమ్మన్న , రుద్రాక్షల దస్తగిరి, సుమాల అంతోని, సూమాల రాజు, బేడ,బుడగ జంగాల నాయకులు రుద్రాక్షల బజారి, మాజీ కౌన్సిలర్ ఇప్పె నరసప్ప, కలుగొట్ల బుడగ జంగం నడిపిన్న తదితరులు పాల్గొన్నారు. తల సేమియా చిన్నారుల బాధితులకు అండగా రక్తదాన శిబిరం డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలచేందుకు ఎమ్మార్వో ఆఫీస్ ఆవరణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కమిటి నాయకులు తెలిపారు. రక్తదానం చేయదలచిన వారు దేవబెట్ట హనుమంతు సెల్: 9701010198 ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# శ్రీ భోగేశ్వర స్వామి మరియు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు విరాళాలు అందించిన దాతలు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:**అనంతపురం జిల్లా పామిడి మండలం నందు స్వయంభుగా వెలిసిన శ్రీ భోగేశ్వర స్వామి మరియు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం క్రీస్తుశకం 500 సంవత్సరాల కు పూర్వం వెలిసిన ఈ అతి పురాతన దేవాలయముల రాజగోపురం గాలిగోపురం శిథిలా వ్యవస్థలో ఉన్నది అందువలన ఈ పాత దేవాలయంలో ఉన్న ఆలయ రాజగోపురం పూర్తిగా తొలగించి నూతనముగా నిర్మించ దలచినాము కావున ఈ దేవాలయము నిర్మాణముకు మీరు విరాళాలు ఇచ్చి శ్రీ భోగేశ్వర స్వామి మరియు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కృపకు పాత్రుల పాత్రులగుధరణిని కోరుచున్నాము ఈ పవిత్రమైన దైవ కార్యక్రమమును మీరు సద్వినియోగం.మనవి ఈరోజు సోమవారం విరాళం ఇచ్చిన దాత లు. బోయిని వెంకటరమణ ధర్మపత్ని కృష్ణవేణి వీరి విరాళం 20.116 రూపాయలు విరాళంగా ఇచ్చినారు మరియు చీ దామోదర కృష్ణ. ధర్మపత్ని అ సుజాతలిఅమ్మ ఇందిరావతమ్మలికుమారులు. అ.గిరిధర్.అ సాయి తేజ.. వీరు శ్రీ భోగేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం కు విరాళాలు ఇచ్చిన దాతలు ఇంకా ఎంతోమంది ఇలాగే దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి ఈ కమిటీ నెంబర్లులిశ్రీరాములులివడ్డే రాము పాల్గొనడం జరిగినదిలివంక







రాజు కాలువ నరేష్లివడ్డే రాజులిప్రజా జ్యోతి జిల్లా బ్యూరో విలేకర్ సుబ్బులిఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ కోచింగ్ సెంటర్ కరపత్రాలను విడుదల



**గుంతకల్లు మార్చి 30 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ సాయి ఉమెన్స్ డిగ్రీ కళాశాల నందు నిర్వహించబడుతున్న ఉచిత పాలిసెట్ కోచింగ్ సెంటర్ యొక్క కరపత్రాలను సోమవారం గుంతకల్లు వన్ టౌన్ సిఐ మనోహర్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు మాట్లాడుతూ స్థానిక గుంతకల్లు పట్టణ ప్రజలు ఇతర దూర ప్రాంతాలకు వెళ్లలేనటువంటి గ్రామీణ విద్యార్థి విద్యార్థులను పదో తరగతి ఎగ్జామ్ తర్వాత డిప్లమా పాలిటెక్నిక్ జాయిన్ అవ్వడానికి కావలసిన కోచింగ్ స్థానిక గుంతకల్లు పట్టణంలో ని అనుభవజ్ఞులైన ఉపాధ్యా యుల చేత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న శ్రీ సాయి ఉమెన్స్ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులకు ఉపయోగిం చుకొని పాలీసెట్ ఎగ్జామ్ నందు మంచి ప్రతిభ కనబరిచి మంచి ర్యాంక్ సాధించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య పట్టణ కమిటీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వంశీ, డివైఎఫ్ఐ నాయకులు రంగా, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు పక్కనే పంచాయతీ వారి చెత్త



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయతీకి చెందిన చెత్త రోడ్డు పక్కనే వేస్తున్నారు. పల్లం కురు మర్రిచెట్టు నుండి ఏటి గట్టుకు వెళ్లే ప్రధాన రహదారి వెంబడే చెత్తను వేస్తున్నారు. డంపింగ్ యార్డ్ కు తరలించే ఖాళీ లేకపోవడంతో పంచాయతీ సిబ్బంది ఇక్కడే వేస్తున్నట్లు తెలిసింది. ఒకపక్క ప్రభుత్వం రోడ్డుపై చెత్త ఉండకూడదని ఆదేశాలు ఇస్తుంది. ఉదయం 6 గంటలకే పంచాయతీ కార్యదర్శులు రోడ్డు మీద ప్రత్యక్షమవుతున్నారు. అయినప్పటికీ రోడ్డుమీద చెత్త వేయటం పట్ల పలువురు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఈ రహదారి వెంబడి వెళ్లే వాహనదారులు ముక్కు మూసుకుంటున్నారు. ఈ విషయమై ఎంపీడీవో చర్యలు తీసుకోవాలనీ స్థానికులు మరియు వాహనదారులు కోరుతున్నారు

# గోకవరం సీహెచ్‌సీలో ఓరల్ హెల్త్ మాసోత్సవం కార్యక్రమం.





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 30:**గోకవరం సామజిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ డాక్టర్ డా. కె. మధు "ఓరల్ హెల్త్ కార్యక్రమం మాసోత్సవం లో భాగంగా జి. కొత్తపల్లి పి. హెచ్. సి నందు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ లో పనిచేయుచున్న ఎమ్. ఎల్ హెచ్.పి లకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ దంత సమస్యలు, స్కూల్స్నందు ఈ కార్యక్రమాలు ఏవిధంగా నిర్వహించాలో తెలిపారు. మరియు నిర్దేశించిన స్కూల్స్ నందు ఓరల్ కేర్ కొరకు ఉపాధ్యాయులకు, విద్యార్థుల కు ఆరోగ్య విద్య జరపాలన్నారు. ఈరోజు కార్యక్రమం లో కొన్ని దంత సమస్యలు గల కేసులను గురించి చికిత్స గురించి ఎమ్. ఎల్. హెచ్. పి. లకు వివరించారు.

# సొసైటీని ఆప్కోలో విలీనం అసలు జరగదు..

వైసీపీ, మాజీ ఎంపీ బుట్టా రేణుక సొసైటీపై విష ప్రచారం చేస్తున్నారు

చేనేత కళాకారులు ఎవరూ నమ్మవద్దు

వస్త్రాల బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి కేవలం మార్కెటింగ్ విలీనం

సొసైటీ ఆస్తులకు ఎటువంటి సంబంధం లేదు

చేనేత కళాకారులు బీవీ కుటుంబానికి గుండెకాయ

ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు మార్చ్ 30 (ప్రజా జ్యోతి ):** పద్మశ్రీ మాచాని సోమప్ప స్థాపించిన వైడబ్ల్యుసిఎస్ (ఎమ్మిగనూరు వీవర్స్ కో – ఆపరేటివ్)సొసైటీని ఆప్కోలో విలీనం చేస్తున్నారన్నది కేవలం తప్పుడు ప్రచారం అని ఆప్కోలో సొసైటీ విలీనం అసలు జరగదని, కేవలం బ్రాండ్ మార్కెటింగ్ విలీనం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో పాత్రికేయుల సమావేశం వారు మాట్లాడుతూ సొసైటీని, చేనేత కళాకారులను ప్రభుత్వం మంచి చేయాలని చూస్తుంటే వైసీపీ సొసైటీపై విష ప్రచారం మొదలుపెట్టిందని మండిపడ్డారు. సొసైటీని అపోలో విలీనం చేస్తున్నారన్న ఆ పదం అసలే లేదని స్పష్టం చేశారు. చేనేత కళాకారులు తయారుచేసిన వస్త్రాల బ్రాండ్ ఇమేజ్ పెంచడానికి మార్కెటింగ్ కోసమే విలీనం అని ఇది గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. దీన్ని మాజీ ఎంపీ బుట్టా రేణుకతో పాటు మరో కొంతమంది జతకట్టి సొసైటీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం సొసైటీలో చేనేత కళాకారులు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. బీవీ కుటుంబానికి చేనేతలు గుండెకాయ లాంటివారిని, వారికి చేతినిండా పని మంచి చేయడమే తమ లక్ష్యం అన్నారు. సొసైటీలో వేల సంఖ్యలో ఉన్న సభ్యులు కేవలం 250 మంది ఉన్నారని, సొసైటీ థ్రిఫ్ట్ ఫండ్ వారికి మాత్రం ఇస్తుందని మిగతా వారిని ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. 2014-19 లో సొసైటీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా త్రిబుల్ ఆర్ కింద 5 కోట్లు ఇచ్చిందని, భూమి వినియోగం కింద డబ్బులు డైవర్ట్ చేశారని తెలిపారు. చేనేత కళాకారులకు నేటి వరకు స్థలాల పొజిషన్ కూడా చూపించలేని స్థితిలో ఉన్నారన్నారు. తనపై, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఎవరు నమ్మరన్నారు. సొసైటీ ఆస్తులకు అప్పులకు వ మార్కెటింగ్ విలీనంకు అసలు సంబంధం లేదని, వైడబ్ల్యుసిఎస్ సొసైటీ పేరే యధావిధిగా కొనసాగుతుందని చేనేతలందరూ గమనించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సొసైటీలో పవర్ లూమ్స్, గద్వాల బ్రాండ్ పేరును వాడుతున్నారని, పద్మశ్రీ మాచాని సోమప్ప బ్రాండ్ ను దెబ్బతీస్తుంది ఎవరని ప్రశ్నించారు. సొసైటీలో శాశ్వత మెంబర్షిప్ అసలు ఇవ్వడం లేదని, రానున్న రోజుల్లో సభ్యుల మెంబర్షిప్ పెంచుతామని తెలిపారు. చేనేతల కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం మార్కెటింగ్ విలినమని, దీనిపై తప్పుడు సంకేతాలు ప్రజలు తీసుకెళ్తున్నారని అటువంటి తప్పుడు ప్రచారాలు అసలు నమ్మవద్దని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు కోరారు. మగ్గం నేసే ప్రతి ఒక్కరికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఇదంతా ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం ఒక ఎం పూట కడుపు నింపి వారి జీవితాలను దెబ్బతీస్తున్నారని, అటువంటి వారిని ప్రజలు ఎక్కడ పెట్టాల్సింది అక్కడే పెట్టారన్నారు. చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తాము ఖండిస్తున్నట్లు ఎమ్మెల్యే బీవీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, టీడీపీ చేనేత నాయకులు మాచానిఫ మహేష్, మాచాని శివశంకర్, బండా నర్సప్ప, జ్యోతి, దేవేంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపురం ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారుల విచారణ.



**రుద్రవరం మార్చి 30 ప్రజా జ్యోతి న్యూస్ :**శ్రీరంగాపురం ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ రెడ్డి పై అధికారులు విచారణ జరిపారు. సోమవారం ఉపాధి ఏపీ డి సాంబశివరావు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఏపీఎం గౌరీ బాయి, ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథరెడ్డి వికలాంగుల కోటా కింద పెన్షన్ తీసుకుంటున్నారని నంద్యాలలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామస్తులు అతనిపై ఫిర్యాదు చేశారన్నారు. దీంతో అధికారులు అతనిపై విచారణ జరిపి నివేదికను అందజేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో అధికారులు విచారణ జరిపారు. ఈ విచారణలో ఉపాధి ఈసీసుబ్బన్న సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపులలో నియమాలను పాటించాలి



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 30 :** కుక్కునూరు మండలంలోని ఇసుక ర్యాంపులపై కుక్కునూరు పోలీసు,రెవెన్యూశాఖ అధికారులు స్పందించి పత్రికా ప్రకటన విడుదల చేశారు.కుక్కునూరు మండల పరిధిలోని దాచారం,ఇబ్రహీంపేట ఇసుక ర్యాంపులను మైనింగ్ శాఖ వారు గిరిజన సొసైటీలకు అనుమతి ఇవ్వడం జరిగిందని,సదరు రాంపుల నుండి ఇసుకను కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే తరలించాలని అన్నారు.ఇసుక రవాణా మరియు రాంపుల నిర్వహణ ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు.ర్యాంపుల పర్యవేక్షణ కోసం,అలాగే ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా తరలించకుండా ఉండేందుకు, పోలీస్ మరియు రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో పికెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మైనింగ్ శాఖ సూచించిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ,రాంపుల నిర్వహణ చేపట్టాలని,నియమాలను ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత గిరిజన సొసైటీపై, మరియు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని కుక్కునూరు పోలీస్,రెవెన్యూ అధికారులు తెలిపారు

# పేదల గృహ కలలను నిజం చేస్తూ








## ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మిత గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్.

**ఎమ్మిగనూరు మార్చి 30(ప్రజా జ్యోతి ):** పేద ప్రజల సొంతిల్లు కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన -- అర్బన్ పథకం కింద ఎమ్మిగనూరు పట్టణంలోని శివన్న నగర్ 6వ వార్డులో నిర్మించుకున్న గృహాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ముల్లా మెహరూన్ బీ గారి కొత్త గృహంలో అడుగుపెట్టిన సందర్భంగా సంప్రదాయబద్ధంగా ప్రభుత్వం తరపున కొత్త బట్టలను, ఇంటి పత్రాలు ఎమ్మెల్యే మరియు జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారురాలు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గృహహీనులందరికీ సొంత ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి సురక్షితమైన నివాసం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై-అర్బన్) ద్వారా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన మెహరూన్ బీకి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 1.00 లక్షలు కలిపి మొత్తం రూ. 2.50 లక్షల సబ్సిడీ మంజూరు చేసినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణానికి స్థలం కలిగి ఉన్న అర్హులైన వారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై-అర్బన్) పథకం ద్వారా దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ ఎస్.వి ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, హౌసింగ్ డిఇ వెంకటేశ్వర ప్రసాద్, మాజీ పట్టణ అధ్యక్షుడు శివశంకర్, పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్ కే.తిమ్మా గురుడు.

ఎన్నిక పట్ల హర్షం: ఏఐటీయూసీ.



**ఎమ్మిగనూరు మార్చ్ (ప్రజా జ్యోతి ):** ఆలూరు లో జరిగిన ఏఐటీయూసీ 21వ జిల్లా మహాసభల్లో ఎమ్మిగనూరు ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి కే. తిమ్మా గురుడు ను జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నిక పట్ల ఎమ్మిగనూరు ఏఐటీయూసీ పట్టణ సమితి తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నర్సింహారెడ్డి,విజేంద్ర తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కే తిమ్మ గరుడు విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నుండి క్రియాశీలకంగా పని చేస్తూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల, కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ జిల్లా స్థాయికి ఎదగడం ఆనందదాయకమని వారు తెలిపారు. భవిష్యత్తులో మరింత స్థాయిలో ఎదగాలని కోరుతున్నామని వారు తెలిపారు.

# ఉపాధి కూలీలకు పని కల్పించండి.కాట్రేనికోన కాంగ్రెస్ మండ అధ్యక్షులు అయితాబత్తుల




**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఏ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయితాబత్తుల పండు బాబు ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలని, ప్రతి సంవత్సరం తగిన రీతిలో ఉపాధి పనులు కల్పించడం లేదని, అలాగే పని చేసిన చోట మాత్రమే ఫోటో తీయాలని, ఫోటో ఒకచోట పని మరొకచోట తియ్యటం వలన పనికి భారం కలుగుతుందని, పనికి వెళ్లేటప్పుడు కనీసం అర కిలోమీటరు దూరం ఉండటం వలన ఉపాధి కూలీలు సతమతమవుతున్నారు. గత పది సంవత్సరాల కిందట ఉపాధి కూలీలకు రవాణా చార్జీలు ఇచ్చే వారిని, అలాగే ఉపాధి పనులు ఎక్కడ జరిగితే అక్కడే ఫోటో తియ్యాలని ఉపాధి కూలీల తరపున మండల తాహసిల్దార్ కార్యాలయంలో అయితాబత్తుల పండుబాబు ఫిర్యాదు చేశాడు. అలాగే వచ్చేవారం నుండి తప్పనిసరిగా వంద రోజులు పని కల్పించాలని అయితాబత్తుల వాపోయారు.

# ఇచ్చిన మాటకోసం!..నమ్మిన సిద్ధాంతం కోసం!.. తెలుగుదేశంపార్టీ జెండాపట్టిన నేత!..

మన మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు!..



**వి.ఆర్.పురం,మార్చి(ప్రజాజ్యోతిప్రతినిధి):**చ్చి న మాటకోసం, మ్మినసిద్ధాంతంకోసం,ఊరికిచ్చిన మాటకోసం,తెలుగుదేశం పార్టీనేఊపి రిగా, తెలుగుదేశం పార్టీనేప్రాణంగా తెలుగుదేశం పార్టీ జెండాసాక్షిగా!తెలుగుదేశం పార్టీ అనే మొక్కను వరరామచంద్రాపురంలో నాటిన నిరంతర కృషీవలుడు ముత్యాల రామారావు ,రాజకీయంఅంటే అధికారంకాదు అదిబాధ్యత నిసాటిచెప్పినగొప్పధీశాలి.నాటి జడ్పీ.టి.సి, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదిరించి వరరామ చంద్రాపురం,నుండి జడ్పీ.టి.సి,గా గెలిసితె లుగుదేశం పార్టీసత్తాసాటి నీరూపించిన వ్యూహాకర్త మనముత్యాల రామారావు, అక్ష రం ఆయుధం అయితే అద్భుతమైన భవిష్యత్ ఉంటుందని నమ్మినమన ముత్యాల రామారావు, విద్యార్థినీ విద్యార్థుల కోసం జూనియర్ కాలేజీ వరరామచంద్రాపురం, మండలకేంద్రంలో తీసుకు వచ్చేందుకు (ఏర్పాటుకు)ప్రస్తుత స్వర్గీయ బొర్రా అంజన్ రావు,తోకలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2002-2003లో జూనియర్ కాలేజీ ఏర్పాటులోకీలకంగా వ్యవహారించి మంచినిర్ణయంతీసుకున్నారు.అనంతరం శబరినదిపై భారీవంతెన నిర్మాణానికి తనదైన శైలిలోస్వర్గీయ బొర్రా అంజన్ రావు"త్రయం"అద్భుతకృషిచేసి,వంతెననిర్మాణం,జూనియర్ కాలేజీ ఏర్పాటుచేసి తనదైన ముద్ర వేసుకున్నారు.సామాజిక రుగ్మతలను చక్కదిద్దినేర్పరి వడ్డీసంఘానికిదిక్సూచి,ఎవరికి ఆపదవచ్చినా!వెంటనడిచి నేనున్నాను,అంటూ మనోధైర్యాన్ని నింపిన మనరామారావుఅన్న అందరికీ ఆదర్శం.అందరినీ చిరునవ్వుతో పలకరించే అందరివాడు,ఆయన ఆశయాలస్ఫూర్తి,అనంత ధర్మం తెలిసినవాడు.మనముత్యాల రామారావు అన్న!అందరి మనస్సులు గెలిచిన రాముడిగా వరరామచంద్రాపురం,చరిత్ర పుటాల్లో మీపేరుశాస్వితం.ఇదే మేము నీకిస్తున్న అద్భుతమైన గౌరవంఅన్నా అంటూ మండల ప్రజలు కోరుతున్నారు. ధైర్యం,శక్తి,ఆభగవంతుడు నీకివ్వాలని,

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి స్పాట్ డెడ్



**నందవరం మార్చ్ 30(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని ముగతి దగ్గర సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఆటో, బైక్ ఢీకొన్న ఘటనలో రచ్చుమరి గ్రామానికి చెందిన షాషావలి (40) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బాధ్యత పెరిగింది సేవచేసే భాగ్యం కలిగింది!..

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాల్యహక్కుల సంరక్షణ కమిషన్ సభ్యులుగాఉండవల్లి గాంధీబాబు!.. బాధ్యతలు స్వీకరణ!..**



**వి.ఆర్.పురం,మార్చి30(ప్రజాజ్యోతి ప్రతినిధి):**బాధ్యత పెరిగింది సేవచేసేభాగ్యం కలిగింది. వివరాల్లోకి వెళ్తే ఆ ంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యుడిగా,ఉండవల్లి గాంధీబాబు నేడుమం గళగిరిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషన్ చైర్మన్, అధికారులు పా ల్గొన్నారు .ఉండవ ల్లిగాంధీబాబు, గతంలోసభ్యులుగా బాలల హక్కుల రక్షణ,విద్య, ఆరోగ్యం,బాల్య వివా హాలు నివారణవంటిరంగాలో అద్భు తమైన సేవలుఅందించారు.ఆంధ్రప్రదేశ్లోని ప్రతి బాల బాలికలకి సురక్షిత, ఆనందకరమైన భవిష్యత్తును నిర్మి ంచడముకోసం బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలల చట్టాలు అమలలో కమిషన్ ప్రధాన లక్ష్యమని,ఉండవల్లి గాంధీబాబు పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ స్థాపకులు ఉండవల్లి గాంధీబాబుకు,సభ్యులుగా నియమించడంఏజెన్సీలో అతిసామా న్యులు,మేధావులు,ఉద్యోగులు,విద్యావేత్తలు,మీడియా,అభ్యుదయవాదులు,అందరూ ఏక కంఠంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆళ్లగడ్డలో మెగా జాబ్ మేళా -- 60 మందికి ఉద్యోగాలు





**ఆళ్లగడ్డ మార్చి 30 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కాలేజీలో సోమవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు.జాబ్ మేళాకు సుమారు 300 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు.దాదాపు 15 కంపెనీలు పాల్గొని అభ్యర్థుల ఇంటర్వ్యూలు నిర్వహించాయి.ఈ మేళాలో మొత్తం 60 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ చేతుల మీదుగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన 60 మందికి ఆఫర్ లెటర్లను అందజేశారు.

## 14 ఏళ్ల క్రితం చేసిన హత్య కేసులో ముద్దాయిలకు యావజ్జీవ కారగార శిక్ష

**ఆళ్లగడ్డ ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి= 30(జి.మధుసుదన్ రెడ్డి రిపోర్టర్):**రాయలసీమలో 14 ఏళ్ల క్రితం సంచలనం సృష్టించిన చింతకుంట హత్య కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. 2012 ఫిబ్రవరిలో ఆళ్లగడ్డ మండలం చింతకుంట గ్రామంలో ఇంజేటి కృష్ణారెడ్డి ఇంటిపై ప్రత్యర్థులు దాడి చేసి నలుగురిని కత్తులతో దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో కృష్ణారెడ్డితో పాటు ఆయన భార్య గోవిందమ్మ, కుమారుడు మలికార్జున రెడ్డి, మామ రామ సుబ్బారెడ్డి మృతి చెందారు.ఈ కేసులో ఆళ్లగడ్డ పోలీసులు మొత్తం 19 మంది పై కేసు నమోదు చేశారు. విచారణ సమయంలో 7 మంది నిందితులు మృతి చెందగా, మిగిలిన 12 మంది పై అభియోగాలు రుజువయ్యాయి.దీనిపై నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజు సంచలన తీర్పు ఇస్తూ 12 మంది నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించారు. ఈ తీర్పుతో దీర్ఘకాలంగా కొనసాగిన కేసుకు ముగింపు లభించింది.

## నేటి నుండి శ్రీ శరణబసవేశ్వర పురాణ ప్రవచనం ప్రారంభం



**హోళగుంద, మార్చి 30,ప్రజా జ్యోతి న్యూస్:-:**మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నేటి నుండి కలబురిగి శరణబసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ శరణ బసవేశ్వర 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నేటి నుండి 21 రోజులపాటు పురాణ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు,మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

# పేదల సొంతింటి కల సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**అట్టహాసంగా పిఎంఎవై గృహ ప్రవేశం**

**పాల్గొన్న ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**హోళగుంద, మార్చ్ 30,ప్రజా జ్యోతి న్యూస్ -:**రాష్ట్రంలోని అర్హులైన పేదల సొంతింటి కల సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా సోమవారంమండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ వైకుంఠం జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన గృహాలను



ప్రారంభించారు.అనంతరం వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ.. పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధిలో పరిగెడుతుందని అన్నారు. వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డి ఈ విజయ్ కుమార్,ఎంపీడీవో విజయలలిత, తహసిల్దార్ నిజాముద్దీన్,హౌసింగ్ ఏఈ గోపినాథ్ వర్మ, టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్,సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,డైరెక్టర్ దుర్గయ్య, మండల కార్యదర్శి మురళి,స్థానిక టీడీపీ నాయకులు సర్దార్,దర్గన్న,బందెప్ప,టీడీపీ నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# 4వ వార్డు టిడిపి సీనియర్ నాయకులకు ఘన సన్మానం

**సీనియర్ నాయకులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉంది: నాలుగో వార్డ్ ఇంచార్జ్ ఎన్. రవికుమార్**

**గుంతకల్లు మార్చి (ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని గుంతకల్లు పట్టణంలోని నాలుగో వార్డు లో పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, కష్ట సుఖాలలోను పార్టీకి అండగా ఉన్న సీనియర్ నాయకులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు టిడిపి గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాల మేరకు నాలుగో వార్డ్ టిడిపి ఇన్చార్జి ఎన్. రవికుమార్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి జింకల జగన్నాథ్, నాయకులు చింతకుంట శ్రీనివాసులు, తలారి. మస్తానయ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లోని టిడిపి జండా ఆవిష్కరణ చేసి సీనియర్ నాయకులను, మహిళ నాయకులకు శాలువా, పూలమాలలు వేసి,44వ టిడిపి ఆవిర్భావ మేమొంట్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సీనియర్ నాయకులు పార్టీ కోసం



నిరంతరం ఎన్నో ఒడిదుడు కులను, కష్టాలను ఎదుర్కొని నందమూరి తారక రామా రావు (ఎన్టీఆర్) ఆశయ సాధనలో పార్టీని బలోపేతం చేస్తూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని, 2024 ఎన్నికల్లో గుంతకల్లు నియోజకవర్గం లో గుమ్మనూ రు జయరాం ను ఎమ్మెల్యేను చేయాలని ఎంతో శ్రమించి గెలుపు కోసం కృషి చేసిన సీనియర్లను ఘనంగా సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని పార్టీ సీనియర్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



టిడిపి సీనియర్ నాయకులు ఆర్ మల్లన్న, గారి మిద్దె శ్రీనివాసు లు, ఏళ్లిపోగుల హనుమంతు, పెద్ద నాగన్న, జింకల మంతక ల్లు, చాకలి చెన్నప్ప, లక్ష్మీనా రాయణ, మల్లప్ప గారి మస్తా నయ్య, ఏరూరు కుల్లాయి, జింకల మస్తాన య్య, బాట్న పాడు లక్ష్మీనారాయణ, నాగ దాని నాగరాజు, ఓబులమ్మ, వెంకటలక్ష్మి, గోగిరి శంకర్, చంద్ర (కార్), చిన్న మస్తాన య్య, నారాయణ ఎద్దులపల్లి పుల్లన్న, కృష్ణ (చియా) తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళాలు, నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలి

**-డీఈఓ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి.**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 30 (ప్రజా జ్యోతి):**వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 6 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మెయిన్ నందు జరగనున్న పదవ తరగతి మూల్యంకన కేంద్రంలో తగు వసతులు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా శాఖ విద్యాశాఖాధికారి షేక్ షంషుద్దీన్ కు విజ్ఞప్తి చేసింది. సోమవారం సాయంత్రం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ షంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున మూల్యాంకన కేంద్రంలో చలువ పందిర్లు, కూలర్లు, ఫ్యాన్లు తగినన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మంచినీటి వసతితోపాటు, మజ్జిగను కూడా అందజేయాలని విజ్ఞప్తి



చేశారు. ఉపాధ్యాయులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మూల్యాంకన విధులకు 58 సంవత్సరాల వయస్సు పైబడిన ఉపాధ్యాయులను, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని, వికలాంగులను, గర్భిణీ స్త్రీలను, చంటి బిడ్డల తల్లులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షా విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్స్ గా విధులు నిర్వహించిన వారితోపాటు మూల్యాంకన విధులు నిర్వహించిన వారిలో చాలామంది ఉపాధ్యాయులకు ఇప్పటివరకు రెమ్యూనరేషన్ చెల్లించలేదని తెలిపారు. గత సంవత్సరపు రెమ్యూనరేషన్ అమౌంట్ ను తక్షణం చెల్లించడంతోపాటు, ఈ ఏడాది విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు జాప్యం లేకుండా, సకాలంలో పారితోషికాన్ని చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ చేసిన వినతిపై డీఈఓ షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో వసతి సౌకర్యాలను కల్పించడంలో రాజీపడబోమన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. మూల్యాంకన విధుల పారితోషికాన్ని వెంటనే చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహమ్మద్, జి.గోపీనాథ్ పాల్గొన్నారు.

# పీఎం జన్మన్ గృహప్రవేశాలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జమాల్ ఖాన్.




**చింతూరు మార్చి 30ప్రజాజ్యోతి :**పీఎం జన్మన్ పథకంలో భాగంగా ప్రభుత్వం పక్కా గృహాలకు పేదలకు అందించే దిశగా ఏర్పాటుచేసిన పీఎం జన్మన్ ద్వారా హౌసింగ్ కాలనీలు త్వరితగతిన పూర్తి చేసి పేదలకు అందించే కార్యక్రమంలో భాగంగా చింతూరు డివిజన్ పరిధిలో మొత్తం 183 హౌసింగ్ కాలనీలకు గాను 80 కాలనీలో పూర్తయినాయి మిగతా 33 పక్కా గృహాలు స్లాబ్ లెవల్ లో ఉండటంతో 70 బి ఎల్ స్టేజీలో ఉన్నాయి. సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదేశానుసారం పక్కా గృహాలు ప్రారంభోత్సవం సందర్భంగా గృహప్రవేశాలు జరపాలని తెలుపగా చింతూరు మండలంలోని మోతుగూడెం గ్రామంలో నైనా శాంతమ్మ అనే గృహిణి ఇంటిని జమాల్ ఖాన్ టిడిపి మండల అధ్యక్షులు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్మాన్ పక్కా గృహాల పథకం దేశంలో ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉందని దారిద్ర రేఖకు దిగువ ఉన్న వారందరూ గుర్తించి ప్రభుత్వం ఆదుకునే దిశగా జన్మన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో పిసా కమిటీ సభ్యులు ఎంపీటీసీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హౌసింగ్ ఏఈ వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకుందాం

పీస్ కమిటీ సమావేశంలో డిఎస్పి వెంకట్రామయ్య,సి ఐ రవి శంకర్ రెడ్డి,ఎస్సై దిలీప్ కుమార్ గురజాల,తహసిల్దార్ నిజాముద్దీన్





**హోళగుంద, మార్చ్ 30, స్ఫూర్తి పత్రిక:**–మండల కేంద్రంలో ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించుకునే హనుమాన్ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య, ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి, హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల,తహసిల్దార్ నిజాముద్దీన్ అన్నారు. సోమవారం సాయంకాలం మండల కేంద్రం హోళగుంద స్థానిక పోలీస్ స్టేషన్ నందు పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశం ఉద్దేశించి డీఎస్పీ వెంకటరామయ్య మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశ పౌరులుగా ప్రతి పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలోనే నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 2వ తేదీన హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించుకునే హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో, సోదర భావంతో నిర్వహించుకోవాలని అన్నారు. ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. అలాగే సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనాగరికంగా ఒకరిపై ఒకరు మత విద్వేషాలకు పాల్పడడం సమంజసం కాదని, ముఖ్యంగా యువకులు వెనుకబడిన మండల అభివృద్ధిపై దృష్టిపెట్టాలని మండలాన్ని అభివృద్ధి పర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ పెద్దలు బాధ్యత తీసుకుని అధికారులకు సహకరించి హనుమాన్ శోభాయాత్రను దిగ్విజయం చేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మా సమస్యకు పరిష్కారం చూపండి మహాప్రభో..!

గజ్జహల్లి గ్రామప్రజలకు గ్యాస్ కష్టాలు



**హొళగుంద న్యూస్ :మార్చ్ 30, స్ఫూర్తి పత్రిక** – మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో గత కొన్ని నెలలుగా వంట గ్యాస్ సిలిండర్ల కొరకు తమ గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక రాష్ట్రంలోని హచ్చోళ్లి గ్రామం నుంచి కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఉజ్వల పథకం ద్వారా గజ్జహల్లి గ్రామానికి దాదాపు 50 నుంచి 70 హెచ్ పి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి ఉన్నారని,అయితే గ్యాస్ సిలిండర్ల కోసం గ్రామస్తులు గజ్జహల్లి క్రాస్ నుండి ఆరు కిలోమీటర్ల దూరంలో వెళ్లి క్యూ నిల్చుని గ్యాస్ తీసుకురావాల్సిన దుస్థితి ఏర్పడిందనీ వాపోయారు.ఇంతకుముందు హచ్చోళ్లి గ్రామం నుంచి నేరుగా గజ్జహల్లి గ్రామానికి వచ్చి సిలిండర్లు పంపిణీ చేసేవారనీ,దాదాపు సంవత్సరం నుండి గజ్జహల్లి గ్రామంలోకి రావటం లేదనీ ఎందుకు రావటం లేదు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తే కర్ణాటక నుంచి రావడానికి పర్మిషన్ లేదు అని సమాధానం ఇస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గ్రామంలోనే వంట గ్యాస్ సిలిండర్లను సదరు డీలర్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ముల్లా బుడ్డా సాబ్, సూగురు కెంచప్ప, మల్లికార్జున,దివాన్ సాబ్,కాడ్ సిద్ధప్,శివలింగ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల సాకారం

బాపట్ల జిల్లాలో 335 గృహాలకు గృహప్రవేశాలు





**బాపట్ల మార్చి 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):**నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ కార్యక్రమాలు ఫలిస్తున్నాయని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ తెలిపారు. సోమవారం అమర్తలూరు మండలం మూల్పూరు గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించిన గృహాల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా 2.58 లక్షల గృహాలకు గృ హప్రవేశాలు చేపట్టడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. సొ ంత భూమి లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇంటి స్థలాలతో పాటు గృహాలు మంజూరు చేయడం ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. జిల్లాలో ఒక్క రోజే 335 గృహాలకు గృ హ ప్రవేశాలు జరగడం విశేషమన్నారు.లబ్ధిదారులతో మాట్లాడిన సంయుక్త కలెక్టర్, కాలనీల్లో సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. అన్ని సమస్యలను పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, రేపల్లె ఆర్డీఓ శ్రీదేవి, తహసిల్దార్ నెహ్రూ బాబు తదితరులు పాల్గొన్నారు.


# ప్రశాంసా పత్రం అందుకుంటున్నా విక్కీ( అలియాస్)గోపిరెడ్డి ప్రతాపరెడ్డి



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి = 30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినౠ4 స్వర్ణాంధ్ర 2047 మొదటి వార్షికోత్సవం సందర్భంగా గోపిరెడ్డి ప్రతాపరెడ్డి జిల్లాలెవెల్లో విక్కీ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తించి బనగానపల్లె నియోజకవర్గం తరపున నాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంత్రి పయావుల కేశవ గారు యస్ యం డి పరూక్ గారు జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ప్రశాంసా పత్రం అందుకోవడం జరిగింది మీ అందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను

# శంకుపరితి గ్రామానికి ఆరు నెలలుగా మంచినీటి కష్టాలు పట్టించుకోని పంచాయతీ పాలకులు.

ఆర్డ.బ్ల్యూ.ఎస్ అధికారులు.



**అనంతగిరి మండలం.మార్చి 30. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. గుమ్మకోట గ్రామపంచాయతీ పరిధి శంకుపర్తి గ్రామానికి గత ఆరు నెలలుగా మంచినీటి సరఫరా లేకపోవడంతో స్థానిక గిరిజన గ్రామా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి కొండ వాగుల్లో ప్రవహించే కలుషితమైన నీరు తెచ్చుకుంటూ అన్ని అవసరాలకు ఉపయోగిస్తున్నామని స్థానిక స్థానిక గ్రామ పెద్ద.తెలుగుదేశం పార్టీ నాయకుడు సుర్రా వెంకటేష్ సోమవారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు కలిసి తెలిపారు. ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం కొరకు ప్రభుత్వం వేలాది రూపాయలు నిధులుమంజూరు చేస్తుంటే మంజూరైన నిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కలుషితమైన నీరు ఉపయోగించడం వల్ల గ్రామంలో కొంతమంది అనారోగ్య పరిస్థితులలో ఉన్నారని ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖ అధికారులు స్పందించి మంచినీటి సమస్య పరిష్కారానికి తగిన సమయంలో చర్యలు తీసుకోవాలని వెంకటేష్ కోరారు

# లింగంపల్లిలో ఘనంగా గ్రామ చావిడి ప్రారంభోత్సవం

దాత తిరుమల రెడ్డి ఉదారత..

ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు





**హొళగుంద, మార్చ్ 30,ప్రజా జ్యోతి న్యూస్– :** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో అనేక సంవత్సరాలుగా నిలిచిపోయిన గ్రామ చావిడి పునర్నిర్మాణం పూర్తి చేసుకుని సోమవారం అట్టహాసంగా ప్రారంభించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...గ్రామానికి చెందిన ప్రముఖులు యన్.సీతారామి రెడ్డి కుమారుడు యన్. తిరుమల రెడ్డి సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి, సుమారు 7 లక్షల రూపాయల సొంత నిధులతో గ్రామచావిడిని నిర్మించడం జరిగిందని తెలిపారు.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విరుపాక్షి రెడ్డి, మమ్మంత రెడ్డి దాత తిరుమల రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఎన్నో ఏళ్లుగా ఉన్న గ్రామ చావిడి సమస్య పరిష్కారానికి రూ. 7 లక్షల వ్యక్తిగత వ్యయంతో గ్రామ చావిడి నిర్మించి,గ్రామాభివృద్ధికి తోడ్పడిన తిరుమల రెడ్డి కు లింగంపల్లి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పి-4 నిర్మూలనకు రూ.2 లక్షలు ప్రకటించిన జనసేన నాయకులు గంగిరెడ్ల మణికంఠ

--అభినందించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




**కాకినాడ జిల్లా మార్చి 30( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** పేదరిక నిర్మూలన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో ప్రతి కుటుంబం గౌరవంతో జీవించాలనే లక్ష్యంతో సమాజ సేవలో నేను సైతం ఉన్నానంటూ ఏలేశ్వరం మండల జనసేన పార్టీ కార్యదర్శి గంగిరెడ్ల మణికంఠ ముందుకు వచ్చారు.తన స్వగ్రామమైన యర్రవరం గ్రామానికి పి–4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాల్లో మార్గదర్శిగా వ్యవహరించాలని తన వంతుగా 2 లక్షల రూపాయలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సమక్షంలో పి–4 కార్యక్రమంలో ప్రకటించారు.సమాజ అభివృద్ధికి మార్గదర్శులు చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసికొని పి–4లో మార్గదర్శిగా ముందున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ ఆయనను అభినందించారు.సమాజ సేవా దృక్పథంతో యువత ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా గంగిరెడ్ల మణికంఠ మాట్లాడుతూ తమ జనసేన పార్టీ అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసికొని గ్రామంలో బంగారు కుటుంబాలను ఆదుకోవడానికి తన వంతు సహాయం అందిస్తున్నానని,భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,ఏలేశ్వరం మండల ఉపాధ్యక్షులు పలివేల వెంకటేష్ ,ఆత్మ కమిటీ మెంబర్ వీరబాబు,సురేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ 136 వ జయంతి కార్యక్రమనికి ప్రజా ప్రతినిధులను నాయకులను ఆహ్వానించిన బీసీవి వ్యవస్థాపక అధ్యక్షులు





**సోమందేపల్లి: ప్రజా జ్యోతి న్యూస్: మార్చి 30: శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:**
శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గశీ సోమందేపల్లి మండలశీలో ఉన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి.ఆంజనేయులు ని గోరంట్ల మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ శైలజా వెంకటేష్ ని దండోరా నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ కిష్టప్ప ని పత్తికుంటపల్లి మాజీ సర్పంచ్ సూర్య నారాయణ ని మరియు సోమందేపల్లి వ్యాపార వేత్త పల్లె భాస్కర్ ను కలసి భారత రత్నా డా బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 వ తేదీన పెనుకొండలో జరిగే జై భీమ్ ర్యాలీ మరియు జూనియర్ కాలేజీ మైదానంలో జరిగే జయంతి సభ కార్యక్రమానికి అతిథిలుగా రావాలని ఆహ్వానించిన బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రశాంసా పత్రం అందుకుంటున్నా విక్కీ( అలియాస్)గోపిరెడ్డి ప్రతాపరెడ్డి




**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి = 30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ౠ4 స్వర్ణాంధ్ర 2047 మొదటి వార్షికోత్సవం సందర్భంగా గోపిరెడ్డి ప్రతాపరెడ్డి జిల్లాలెవెల్లో వి క్కీ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తించి బనగానపల్లె నియోజకవర్గం తరపున నాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంత్రి పయావుల కేశవ, యస్ యం డి పరూక్, జిల్లా కలెక్టర్,ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ప్రశాంసా పత్రం అందుకోవడం జరిగింది మీ అందరి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను

# సంచార మొబైల్ వాహనం ద్వారా ఆరోగ్య పరీక్షలు. క్రిష్టిపాడు



**దొర్నిపాడు. ప్రజాజ్యోతి మార్చి 30.( టి. అఖిల్ రిపోర్టర్ ):** దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో సంచార మొబైల్ వాహనం ద్వారా. వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. బిపి. షుగర్. రక్త పరీక్ష. మరియు చినపిల్లకు.గర్భవతులకుఅన్ని రకాలయినటువంటి సమస్యలకు ఆరోగ్య పరీక్షలు చేసి. మందులు ఇచ్చారు. అలాగే ఎండ లకు ఎక్కువ తిరగకుండా ఉండాలని. డాక్టర్. వెంకటశివ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# కళ్యాణం... కమనీయం...

- వైభవంగా రాములవారి కళ్యాణ మహోత్సవం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉషావానిపేట లో వెలసి ఉన్న శ్రీ సీతా రామ స్వామి ఆలయ లో శ్రీరామ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ అర్చకులు క్రీస్తు శేషులు మావుదూరు జగన్నాథ్ శర్మ గారి కుమారులైనటువంటి సత్యనారాయణ శర్మ సూర్య ప్రకాష్ శర్మ శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు సాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఊసవానిపేట కౌన్సిలర్ రఘు ఇంజి రావు విశ్వనాథం జేజే వెంకటేశ్వర్లు , ఓసోనిపేట ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామ నవరాత్రి వేడుకల్లో భాగంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నాలుగో రోజు సుమారుగా 78 వేల మంది వరకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాల్లో ఓసోనిపేట , గేదెలవానిపేట, కాశ్మీవలస, అక్కివలస ,మెట్టెక్కి వలస, పంతులుపేట, ఆముదాలవలస ,రెడ్డి పేట గ్రామ భైరవానిపేట గ్రామస్తులందరూ హాజరై స్వామివారిని దర్శించుకుంటూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# సోలార్ స్టార్ట్ బాక్సుల చోరీ



**హొళగుంద, మార్చ్ 30,ప్రజా జ్యోతి న్యూస్** – మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వందవాగలి రాస్తా లో ఉన్న పంట పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తులు 4 సోలార్ స్టార్ట్ బాక్స్ లు దొంగలించినట్లు గ్రామ రైతులు గొల్ల ఎంకప్ప, గొల్ల శేషప్ప, నరసరెడ్డి,మాల ఈశ్వరప్ప లు తెలిపారు.సోలార్ స్టార్ట్ బాక్స్ లు దొంగలించిన విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు బాధిత రైతులు తెలిపారు.

# పేదరిక నిర్మూలనలో పి4 విధానం కీలకం

కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ




**బాపట్ల మార్చి 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానాన్ని సమర్థంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. పి4 అమలు ఏడాది పూర్తైన సందర్భంగా సోమవారం వి కన్వెన్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బంగారు కుటుంబాలకు సేవలు అందించిన మార్గదర్శులకు కలెక్టర్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.విశిష్ట మార్గదర్శిగా విక్రమ నారాయణ ఎంపిక కాగా ఆయన తరపున వెంకట్రావుకు అవార్డు అందించారు. అమృతరాజు, సయ్యద్ నిజాం, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డిలను సత్కరించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.పేదలను ఆదుకునే దిశగా ఆర్థికంగా బలమైనవారిని భాగస్వామ్యం చేయడం పి4 ప్రత్యేకత అని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో "బాపట్ల సేవా సేతు" ద్వారా పెద్ద మొత్తంలో విరాళాలు అందుతున్నాయని, రూ.35 లక్షలు, రూ.1.73 కోట్లు, రూ.1 కోటి విరాళాలు వచ్చినట్టు చెప్పారు.ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు పి4 కీలకమని అన్నారు. సిపిఓ ఎస్.షాలెము రాజు ప్రకారం జిల్లాలో 57,150 బంగారు కుటుంబాలు గుర్తించగా, 43 వేల కుటుంబాలను 4,433 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు.ఆర్డీఓ పి.గ్లోరియా బాపట్ల నియోజకవర్గానికి రూ.412 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సింగయ్య, వై రామకృష్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు సబ్సిడిపై మినీ ట్రాక్టర్లు, చేపల వలల పంపిణీ



**బుట్టాయగూడెం మార్చి30(ప్రజాజ్యోతి):-** గిరిజన రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం ఐటిడిఎలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సబ్సిడిపై మినీ ట్రాక్టర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం గిరిజనులకు సబ్సిడిపై చేపల వలలను కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పరికరాల వినియోగం ద్వారా దిగుబడులు పెరుగుతాయని, గిరిజన రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రైతుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, షాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పీవో రాములు నాయక్, వ్యవసాయ శాఖ ఏడీ బుజ్జిబాబు, అగ్రికల్చర్ ఏవోలు, కూటమి నాయకులు సోంబాబు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణతో పాటు ఇతర కూటమి నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి

-పి4 వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచన-




**బుట్టాయగూడెం మార్చి30(ప్రజాజ్యోతి):-** ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు సూచించారు.కెఆర్ పురం ఐటిడిఎలో పి4 కార్యక్రమం మొదటి వార్షికోత్సవాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే బాలరాజు పి4 ద్వారా అమలు అవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పి4 కార్యక్రమంలో విశేష సేవలందించిన మార్గదర్శకులు,గ్రామ స్థాయి సిబ్బందిని ఎమ్మెల్యే సన్మానించారు.వారి సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పని చేయాలని కోరారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 నాటికి దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో ముందంజలో నిలిపే దిశగా కూటమి ప్రభుత్వం "స్వర్ణాంధ్ర విజన్ 2047"ను అమలు చేస్తోందని తెలిపారు.ఈ విజన్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక స్థిరత్వం, సంతోషకర జీవనం కల్పించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు.పేదరిక నిర్మూలన, విద్యా ప్రమాణాల పెంపు, వ్యవసాయాభివృద్ధి, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, మహిళా సాధికారత వంటి అంశాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకొని పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పి4 కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అవసరాలను అర్థం చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం వల్ల సమాజంలో సానుకూల మార్పులు వస్తున్నాయని తెలిపారు.ఇకపై కూడా ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని, పారదర్శకంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలు కూడా ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్,శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఐటిడిఏ పివో రాముల నాయక్, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, బిజెపి ఎస్టి మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, పి4 సివిఎపి కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు, పలువురు ఎంపీడీవోలు, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలి





- మహిళల స్వావలంబన కొరకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు మహిళలు కృషి చేయాలి
- రాష్ట్ర పి . యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** మహిళల స్వావలంబన కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు అన్ని రంగాల్లో ముందజలో ఉండాలన్నారు.ఆమదాలవలస పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( ఎం.ఈ.పి.ఎం. ఏ) ఆధ్వర్యంలో స్వయం సహాయక పొదుపు సంఘాలకు చెందిన మహిళలకు ఉపాధి ప్రోత్సాహక చర్యగా ఎగ్ కార్ట్‌ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావాలన్నారు. కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు.మున్సిపల్ కార్యాలయం వద్ద ఆర్.పి లకు ఇంటి వద్దే వర్మీ కంపోస్టు తయారీకి అవసరమైన ప్లాస్టిక్ బిన్స్‌ను కూడా పంపిణీ చేశారు. ఈ చర్యతో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు, అదనపు ఆదాయ వనరులు ఏర్పడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు మొదలవలస రమేష్ , కూటమి ముఖ్య నాయకులు మున్సిపాలిటీ అధికారులు, పొదుపు సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కే.ఆర్.పురం ఐటీడీఏలో ఘనంగా పి4 మొదటి వార్షికోత్సవం

స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
ఏపీ స్పోర్ట్స్ శాప్ డైరెక్టర్ కోవాసు జగదీశ్వరి
ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్
బీజేపీ ఎస్టీ మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి,
ఐటీడీఏ పీవో రాముల నాయక్,
గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,
పి4 సీవీఏపీ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు,




**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** ఐటీడీఏ పరిధిలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి4 (పా4) కార్యక్రమం మొదటి వార్షికోత్సవం సోమవారం కే.ఆర్.పురంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ప్రదర్శన స్టాళ్ల పరిశీలన -- సిబ్బందికి సన్మానం** :కార్యక్రమ ప్రాంగణంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను ఎమ్మెల్యే సందర్శించారు. పి4 ద్వారా అమలు అవుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, పి4 అమలులో విశేష సేవలందించిన మార్గదర్శకులను, గ్రామ స్థాయి సిబ్బందిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందించాలని వారిని కోరారు.

**స్వర్ణాంధ్ర విజన్ 2047పై స్పష్టీకరణ** :ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

**ప్రపంచ స్థాయి లక్ష్యం:** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలోనే అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం "స్వర్ణాంధ్ర విజన్ 2047" అమలు చేస్తోంది.

**ప్రధాన ఉద్దేశం:**ప్రతి కుటుంబానికి మెరుగైన ఆరోగ్యం, ఆర్థిక స్థిరత్వం, మరియు సంతోషకరమైన జీవనం అందించడమే ఈ విజన్ లక్ష్యం.

**అభివృద్ధి పథం:** పేదరిక నిర్మూలన, విద్య, వైద్యం, వ్యవసాయాభివృద్ధి, మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

**ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా పి4 :** గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా గుర్తించి, వాటిని వెనువెంటనే పరిష్కరించేలా పి4 వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారులు పారదర్శకతతో పని చేస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ చేరవేయాలని ఆదేశించారు."ప్రజలతో మమేకమై వారి అవసరాలను తీర్చడం వల్లే సమాజంలో సానుకూల మార్పులు వస్తున్నాయి. ప్రజలు కూడా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి."

**– చిర్రి బాలరాజు, ఎమ్మెల్యే :** ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఐటీడీఏ పీవో రాముల నాయక్, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, బీజేపీ ఎస్టీ మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, పి4 సీవీఏపీ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు, ఎంపీడీవోలు, అధికారులు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల కూటమి ప్రభుత్వంతో సాధ్యం...!!







### ఎమ్మెల్యే వసంత....!!

**జి.కొండూరు:( మార్చి 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత సోమవారం విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామంలో పేదల సామూహిక గృహప్రవేశ కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ఐ.ఏ.ఎస్ తో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల సాకారం అయిందని, కనులు పండువగా పేదల ఇళ్ల గృహప్రవేశాలు చేసుకోవటం ఎంతో సంతోషకరమని తెలిపారు.అలాగే జక్కంపూడి లే అవుట్ లో ఎన్టీఆర్ హౌసింగ్ ఫేజ్ 1 కింద 121 పక్కాగృహాలు మంజూరు చేయగా 84 మంది లబ్ధిదారులు గృహనిర్మాణాలు పూర్తి చేశారన్నారు. ఒక్కో ఇంటికి రూ.1.80లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదవారికి సొంతిల్లు కలిగి వుండటం వారి జీవితాలకు భరోసాగా ఉంటుందన్నారు. అద్దెలు చెల్లించే ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సొంతిల్లుతో పేదల ఆత్మగౌరవం రెట్టింపవుతుందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఆర్థికసాయం అందజేస్తున్నారన్నారు. ఇంకా మిగిలిన లబ్ధిదారులు కూడా పక్కాగృహాలు సంపూర్ణంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి = 30 :** స్థానిక తిమ్మాపురం ఆదర్శ పాఠశాల (AP Model School) లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు. పదవ తరగతిలో సాధించిన మెరిట్ మార్కుల ఆధారంగా ఇంగ్లీష్ మీడియం లో ఎంపిసి, బైపిసి, ఎంఈసీ మరియు సీఈసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించబడతాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఏప్రిల్ 30, 2026 లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ ప్రవేశ ప్రక్రియలో ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్ నిబంధనలు ప్రకారం సీట్లు కేటాయించబడతాయి. ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 5న ప్రకటించి, మే 6న ధృవీకరణ పత్రాల పరిశీలన చేపడతారని తెలిపారు.ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు అత్యాధునిక ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా ఐఐటి-జెఈఈ (××-జీజుజు) మరియు నీట్ (చీజుజు) వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం 'మిషన్ మోడల్ మైండ్స్' (వీఱంంఱశీఅ వీశీవశ్రీ వీఱఅఓ) ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎటువంటి ఆఫ్-లైన్ దరఖాస్తులు స్వీకరించబడవు, కావున అభ్యర్థులు నిర్ణీత గడువులోగా ఆన్లైన్ లోనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఓసి, బిసి విద్యార్థులకు 200 మరియు ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు 150 రూపాయలుగా ప్రభుత్వం ఫీజు నిర్ణయించిందన్నారు. మరింత సమాచారం కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించవచ్చున్నారు.

# చింతగంపలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా:

### ఎమ్మెల్యే ఏలూరి
### రూ.2.15 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
### గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని హామీ

**పర్చూరు మార్చి 30 ప్రజా జ్యోతి ప్రతినిధి :** చింతగంపల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం గ్రామంలో రూ.2.15 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. గ్రామ ప్రజలతో కలిసి పూజలు నిర్వహించి పనులను అధికారికంగా ప్రారంభించారు.చింతగంపల గ్రామం చైతన్యవంతమైన గడ్డగా నిలిచిందని, ఒకే గ్రామం నుంచి ఇద్దరు ప్రజాప్రతినిధులను అందించిన విశిష్టత ఈ గ్రామానిదేనని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానాలు తనపై మరింత బాధ్యతను పెంచుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఏలూరి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం రూ.275 కోట్ల అభివృద్ధి పనులను రద్దు చేయడం వల్ల పర్చూరు నియోజకవర్గ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. ఐదేళ్ల పాటు గ్రామాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. పిచ్చి జీఓలతో ప్రజలను తప్పుదోవ పట్టించి, అబద్ధపు హామీలతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారని విమర్శించారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. గ్రామీణ మౌలిక సదుపాయాలు, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం వంటి రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భాగంగా రూ.1.60 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును, రూ.19 లక్షలతో సిసి రోడ్లు, రూ.10 లక్షలతో అంగన్వాడీ కేంద్రం, రూ.25 లక్షలతో పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా గ్రామస్తులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు వీరయ్య, నాయుడు హనుమంతరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# కన్నతండ్రి కానరాని లోకాలకు.. కన్నీళ్లతోనే పరీక్షకు!

### పరీక్ష కేంద్రంలో విద్యార్థిని సాహిత్య విషాదం..
### గుండె నిబ్బరంతో పరీక్ష రాయించిన అధికారులు



**ఎటపాక, మార్చి 30 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట పరీక్షా కేంద్రంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పరీక్షలు రాస్తున్న ఓ పదో తరగతి విద్యార్థిని తండ్రి అకాల మరణం చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. తోటపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి సాహిత్య తోటపల్లి లోని శ్రీ ఆదిత్య పాఠశాలలో పదో తరగతి విద్యనభ్యసిస్తోంది. కాగా, ఆమె తండ్రి గొల్లపల్లి సత్యనారాయణ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. కన్నీటి పర్యంతమైన విద్యార్థిని: తండ్రి మరణవార్త తెలుసుకున్న సాహిత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురై కన్నీరుమున్నీరైంది. సోమవారం సాంఘిక శాస్త్రం పరీక్ష ఉండటంతో ఆమె మానసిక స్థితిని గమనించిన అధికారులు వెంటనే అండగా నిలిచారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు, ఎంఈఓ రాజు, డిపార్ట్మెంటల్ అధికారి సీతారాములు విద్యార్థినికి ధైర్యం చెప్పారు. అండగా నిలిచిన విద్యాశాఖ: "ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యం కోల్పోవద్దు.. నీ భవిష్యత్తు కోసం పరీక్ష రాయాలి" అని అధికారులు ఆమెను ఓదార్చి, ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాసేలా ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. సాహిత్య పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థిని అని తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాల కరెస్పాండెంట్ కడియాల వెంకట్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు. తండ్రి అకాల మరణం ఆమెను తీవ్రంగా కలిచివేసినా, మానసిక ధైర్యం నూరిపోశామని పేర్కొన్నారు. తండ్రిని కోల్పోయిన బాధ మధ్యలోనే పరీక్షకు హాజరైన ఆ విద్యార్థినిని చూసి తోటి విద్యార్థులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటన స్థానికంగా అందరినీ కదిలించింది.

# కుందులూరులో గ్రామంలో ఘనంగా గృహాంప్రారంభించిన ఎం.పి.పి,కారం లక్ష్మి!...





**?వి.ఆర్.పురం,మార్చి 30(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో భాగంగా, మండలంలోని కుందులూరు పంచాయతీ పరిధిలో నిర్మించిన నూతన గృహాన్ని సోమవారం ఎం.పి.పి, కారం లక్ష్మి,సర్పంచ్ బంధం జయ,ఘనంగా ప్రారంభించారు.కుందులూరు గ్రామంలోలబ్ధిదారుడు పల్లెల బాపనమ్మ, నిర్మించుకున్న ఈఇంటికి ఆమె రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశం చేయించారు.?పేదలసొంతింటి కలసాకారం అయింది.?ఈ సందర్భంగా ఎం.పి.పి, కారం లక్ష్మి మాట్లాడుతూ, పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గృహనిర్మాణ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ గూడు కల్పించేందుకు ప్రభుత్వం వచ్చే ప్రతి పథకాన్ని నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసిగృ హాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆమె కోరారు.సొంత ఇంటిని ప్రారంభించుకోవడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక పంచాయతీ ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు మరియు గ్రామస్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.?నిరంతర పర్యవేక్షణ ?గ్రామాల్లో మంజూరైన మిగిలిన గృహాలను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపుని చ్చారు.కార్యక్రమంలో సి.పి.ఎం,జిల్లా నాయకులు సోయం చిన్నబాబు,మాజీ సర్పంచ్ రవ్వ బుచ్చయ్య,రవ్వ బోయమ య్య, సోడి సుబ్బారావు, హౌసింగ్ ఏ.ఈ,రవికుమార్, వి.ఆర్వో అప్పారావు,అసిస్టెంట్ వి.ఆర్వో రవి గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభోపవేతంగా శ్రీనివాసుని కళ్యాణం

### - పోటెత్తిన భక్తజనం
### - కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తాడివలస గ్రామంలో శ్రీనివాసుని కళ్యాణం వైభోపవేతంగా శ్రీనివాసుని కళ్యాణం నిర్వహించారు.శ్రీకాకుళం పట్టణం డి.సి.సి.బి కాలనీలో ఉన్న భూసమేత వెంకటేశ్వర ఆలయం నిర్మాణ ,నిర్వహణ దాత దుంపల సన్యాసి రావు సహకా రంతో ఆలయ అర్చకులు ,వేద పండితుల ఆధ్వర్యంలో సర్పంచ్ తమ్మినైన మణెమ్మ,జగన్నాథం దంపతుల కోరిక మేరకు గ్రామంలో ఉన్న ప్రజా వేదిక వద్ద వైభవంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . సుమారు 20 మంది దంపతులు ,గ్రామ ప్రజలతో శ్రీనివాసుని కళ్యాణం ఆలయ అర్చకుల ఆశీర్వచనాలతో ,వేద మంత్రాల సాక్షిగా కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించడం శుభపరిణామాన్ని చేకూరుస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని , హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలన్నారు.

# జీరో పావర్టీ - P4 తొలి వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

**తేది. 30/03/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం :** పేదరిక నిర్మూలన లక్ష్యంగా ౹ా4 కార్యక్రమం ఎమ్మెల్యే ఎంజీఆర్సమగ్ర అభివృద్ధి దిశగా మరో ముందడుగు -- పాతపట్నంలో ౹ా4 వార్షికోత్సవ౹ా4 భాగస్వామ్యంలో మార్గదర్శకలుగా ఎంపికైన వారికీ సన్మానం చేసి అవార్డులు అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర౹ా4 ఫౌండేషన్ ఎస్ ఏ పి ఎఫ్ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ ఏ పీ ఎస్ డి పి ఎస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "జీరో పావర్టీ --౹ా4" తొలి వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు .పాతపట్నం నియోజకవర్గాన్ని పేదరికం లేని ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాతపట్నం నియోజకవర్గాన్ని పేదరికం రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం.౹ా4 కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించడానికి కృషి చేస్తున్నాము.ప్రజల సహకారంతో ఈ లక్ష్యాన్ని సాధిస్తాము" అని తెలిపారు.కాగ P4 లో భాగస్వామంమైనమార్గదర్శకలు అయిన జాభితలో మొదటిదిగా వెలమల గోవిందరావుని జిల్లాకి ఏంపిక చేసియున్నారు మరియు పోతురాజు శ్రీధర్, గేదెల వెంకట రమణ టీచర్, నల్లి జగదీశ్వర రావు ని సన్మానం చేసి అవార్డులు అందిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి మరియు నియోజ కవర్గ ప్రత్యేకఅధికారి డి.సత్యనారాయణగారు, అధికారులు, సివిఏపీ టీమ్ మెంబర్స్ ఐదు మండలాల మండల అధ్యక్షులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.







# ప్రజా సమస్యలకు వేగవంత పరిష్కారం:

ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

35 అర్జీలు స్వీకరణ

చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశాలు



**బాపట్ల మార్చి 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను సంతృప్తికరంగా, చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదిదారుల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త మరియు అత్తింటి వేధింపులు, భూ వివాదాలు, నగదు లావాదేవీల మోసాలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను వినిపించారు.అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల్లో వాస్తవాలు ఉన్నట్లయితే చట్టపరంగా విచారణ చేసి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలని సూచించారు. మొత్తం 35 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్సీ ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ బాలనాగిరెడ్డి, పీజీఆర్ఎస్ సెల్ ఎస్సై లక్ష్మీరాజ్యం, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం బాధ్యతుని పరామర్శించిన కాటసాని



**బనగానపల్లె ప్రతినిది( అవుకు)ప్రజా జ్యోతి మార్చి = 30 :** అవుకు మండలం నిచ్చెనమెట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు చెన్నప్ప కు సంబంధించిన శెనగపొట్టు వాము ను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో గడ్డివాము కాలిపోవడంతో విషయాన్ని తెలుసుకొని గ్రామానికి వెళ్లి చెన్నప్ప ను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు,నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి గారు, అవుకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు....గ్రామాల్లో అందరూ కలిసి మెలిసి ఉండాలని గ్రామ సభ నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు....

# బీసీల డిమాండ్లు నెరవేర్చకుంటే ఉద్యమం తీవ్రతరం

: బీసీవై





**కాకినాడ జిల్లా మార్చి 30(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు పార్టీ ప్రతిపాదించిన ఐదు కీలక డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి, రౌతుపాలెం, ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామాల్లో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీల హక్కుల విషయంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఏప్రిల్ 11న విజయవాడలో జరిగే ఆమరణ దీక్షకు మద్దతు ప్రకటించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.బీసీ రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని,రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయించడంతోపాటు,బీసీ కులాల కార్పొరేషన్లకు తగిన నిధులు విడుదల చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయంగా సమగ్ర కుల గణన చేపట్టాలని,విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కు0డల శ్రీను, సాన బోయిన కుసరాజు, సారిపల్లి రాజేష్, కొర్ని కుసరాజు, కు0డల వీర్రాజు అల్లి శ్రీరాములు, సానబోయిన త్రిమూర్తులు, సానబోయిన రాములు, రాజారపు చక్రి, శెట్టి కుశరాజ్ తదితరులు పాల్గొన్నారు

# పేదరిక నిర్మూలన కోసమే పీ4 స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం

– ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ మార్చి 30 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో P4 కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద కుటుంబాలకు వారికి ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందు తీసుకెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.అందులో భాగంగా ఆళ్లగడ్డ నియోజవర్గంలో మొత్తం 936 మంది మార్గదర్శిలు 9133 మంది బంగారు కుటుంబాలను ఎంచుకోవడం జరిగింది.వారికి మార్గదర్శి బంగారు కుటుంబాలను అందించి సేవలను గుర్తించి ఆళ్లగడ్డ నియోజకవర్గం నుంచి ముగ్గురిని ఎంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌లో భాగంగా P4' (పబ్లిక్,ప్రైవేట్,పీపుల్ పార్ట్నర్షిప్)అనేది అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం. 2047 నాటికి రాష్ట్రంలో జీరో పావర్టీ (పేదరికం లేని సమాజం) సాధించడం దీని ముఖ్య ఉద్దేశం.ఇది ప్రభుత్వం,ప్రైవేటు సంస్థలు మరియు ప్రజల భాగస్వామ్యంతో అత్యంత పేద కుటుంబాలను ఆదుకునేలా రూపొందించబడింది.రాష్ట్రంలోని అత్యంత నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి ఆర్థిక స్వావలంబన కల్పించి పేదరికం నుండి బయటపడేయడం.10% సంపన్న కుటుంబాలు,కార్పొరేట్ సంస్థలు లేదా దాతలు పేద కుటుంబాలను దత్తత తీసుకుని 'మార్గదర్శకులు'గా వ్యవహరిస్తారు. గ్రామ సచివాలయాలు,మండల, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలోP4 సొసైటీలు ఏర్పాటు చేసి పేదరిక నిర్మూలన పర్యవేక్షిస్తారని ఇప్పటికే వేలాది మంది 'మార్గదర్శకులు' రిజిస్టర్ చేసుకుని,పేద కుటుంబాలను దత్తత తీసుకునే ప్రక్రియ కొనసాగుతోందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతెలిపారు.

# పి4తో పేదరిక నిర్మూలనకు బలమైన పునాది

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

ఏడాది పూర్తి సందర్భంగా సమీక్ష సమావేశం

2.1 లక్షల మందికి పైగా లబ్ధి

ప్రభుత్వ--ప్రైవేటు--ప్రజల భాగస్వామ్యానికి మంచి స్పందన



**బాపట్ల మార్చి 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పేదరికం లేని సమాజ నిర్మాణానికి పి4 (ప్రభుత్వం--ప్రైవేటు--ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం బలమైన పునాది వేసిందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల వి కన్వర్షన్ హాల్‌లో పి4 కార్యక్రమం ప్రవేశపెట్టి ఏడాది పూర్తైన సందర్భంగా స్వర్ణాంధ్ర, 2027 -- ఆకాంక్ష నుంచి సాధన వరకు పేరుతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్‌తో కలిసి కార్యక్రమంలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 నమూనా విప్లవాత్మకమైందన్నారు. ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలు, సామాన్య ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి వేగవంతమవుతోందని తెలిపారు. ఏడాది కాలంలో 2.1 లక్షల మందికి పైగా జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన ఈ కార్యక్రమంవిజయవంతమైందని పేర్కొన్నారు.పేదరిక నిర్మూ లన లక్ష్యంగా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దాతలు, ప్రైవేటు సంస్థలు, ప్రజల సహకారంతో ఈ స్థాయిలో ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.కార్య క్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారిణి పి. గ్లోరియా, సీపీఓ ఏ.ఎస్. రాజు, డీఆర్‌డీఏ పీడీ బి. సింగయ్య, జీఎండీఐసీ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి, డీఎల్డీవో విజయలక్ష్మి, తహశీల్దార్ షేక్ సలీమా, వివిధ శాఖల జిల్లా అధికారులు, దాతలు, బంగారు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# లాభాల బాటలో నడుస్తున్న YWCS ను ఆప్కో లోకి విలీనం చెయ్యాలని ప్రయత్నం దుర్మార్గం

ఆప్కో విలీనంపై శాసనసభ్యులు మౌనం వీడి ప్రజలకు స్పష్టత ఇవ్వాలి

రేపుజెజూ సర్వసభ్య సమావేశ అజెండలో నుండి ఆప్కో విలీనం తొలగించాలి: సిపిఐ



**ఎమ్మిగనూరు మార్చ్ 30(ప్రజా జ్యోతి ):** పట్టణం లో ఉన్న వైడబ్ల్యూసిఎస్( చేనేత సొసైటీ ) లాభాలలో ఉన్నప్పటికీ ఆప్కోలోకి విలీనం ప్రయత్నం చేయడం దుర్మార్గమని, విలీనం పై శాసనసభ్యులు మౌనం వీడి ప్రజలకు సుష్టత ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, సిపిఐ సీనియర్ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారు. అనంతరం సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం సిపిఐ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మాచని సోమప్ప స్థాపించిన ది ఎమ్మిగనూరు వీవర్స్ కో-ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్, ఈ సంస్థ నుండి ఇతర దేశాలకు చేనేత ఉత్పత్తులను అందించిన చరిత్ర వైడబ్ల్యుసిఎస్ కు ఉందని, ఈ సంస్థకు కోట్లాది రూపాయల ఆస్తులను కలిగి ఉందని, ఈ సంస్థకు కింద 492 మంది సభ్యులు తమ చేనేత ఉత్పత్తులను విక్రయిస్తూ జీవిస్తున్నారని 2024 -25 సంవత్సరంలో 22.40 లక్షలు లాభాలు గడిస్తున్న సంస్థ ను ఉన్న పణంగా రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆప్కో ఓకే విలీనం చేయాలని ప్రతిపాదించడం చాలా దుర్మార్గమని వారు తెలిపారు. వైడబ్ల్యుసిఎస్ ఉన్నందువల్ల ఎమ్మిగనూరు కీర్తి,ప్రతిష్టలు విరజల్లుతుందని అలాంటి కీర్తిని అప్రతిష్ట పాలు చేయాలని చూస్తే ఎమ్మిగనూరు ప్రజలు చూస్తూ ఊరుకోరని వారు హెచ్చరించారు. గత వారం రోజుల నుండి చేనేత సొసైటీ ను ఆప్కోలోకి విలీనం పై అధికార పార్టీ తెలుగుదేశం మరియు ప్రతిపక్ష పార్టీ వైఎస్సార్ పార్టీ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం జరుగుతుందని, ఆప్కో విలీన ఆరోపణలపై స్థానిక శాసన సభ్యులు బీవీ జయ నాగేశ్వర రెడ్డి మౌనం వీడి ప్రజలకు సృష్టిత ఇవ్వాలని సిపిఐ గా డిమాండ్ చేశారు. చేనేత సొసైటీని ఆప్కో లోకి విలీనం చేస్తే కూటమి ప్రభుత్వం కొరివితో తలగోకున్నట్లే అని వారు తెలిపారు. చేనేత సొసైటీ కేవలం కొర్ని కులస్తులకు సంబంధించింది ఆస్తి కాదని,,యావత్ ఎమ్మిగనూరు నియోజవర్గ ప్రజలకు సంబంధించిన ఆస్తి అని వారు తెలిపారు. రేపు జరగబోయే చేనేత సొసైటీ సర్వసభ్య సమావేశ అజెండాలో ఆప్కోశ్రీలోకి విలీనం అనే అంశాన్ని తొలగించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో కలసొచ్చే పార్టీలను కలుపుకొని భవిష్యత్ పోరాటాలకు శ్రీకారం చుట్టుతామాని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు రాజీవ్, సమీవుల్లా, తిమ్మా గురుడు, బజారి, దాదావలి, వీరేష్,విజేంద్ర,మల్లికార్జున, నరసింహులు, నాగరాజు రామాంజనేయులు, నరసింహులు పాల్గొన్నారు.

# తిరుమల కొండపైన వెంకటాద్రి నలయం




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి= 30 :** తిరుమల కొండపైన వెంకటాద్రి నిలయం అని దాదాపు 132 కోట్లతో నిర్మించారు. ఆధార్ చూపిస్తే దుప్పటి, చాప ఇస్తారు, ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తారు. హట్ వాటర్ ఉంటుంది, వాష్ రూమ్స్ బాగుంటాయి. ఫ్రీ లాకర్ ఇస్తారు.తల నీలాలు, అన్నదానం కూడా అక్కడే ఉంటాయి... రూమ్ ఆన్లైన్ లో దొరకలేదని, వెళ్ళాక ఆఫ్లైన్ లో ఎక్కువగా ఉందని... ఆలోచించకుండా... హాయిగా ర్రూజ 5 లేదా వెంకటాద్రి నిలయంలో బస చేయండి..బస్ స్టాప్ కి ముందే వస్తుంది... బస్టాండ్ వెళ్లేముందు కనిపిస్తుంది... అక్కడే ఆపి దిగవచ్చు... భక్తులు గమనించగలరు.

# జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

జర్నలిస్ట్ సేవలు మరువలేనివి ఎమ్మెల్యే బడేటి.



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 30 :**ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ క్రాఫ్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీ బి జె ఏ) ఏలూరు జిల్లా మహాసభను ఏలూరులోని పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం భవనంలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్)ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఎస్.డి.జబీర్,వై.వి.హరీష్ అధ్యక్షతన మహాసభలు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు,ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఏలూరు జర్నలిస్ట్ మిత్రులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సొంత ఇంటి కలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వివరించడం జరిగిందని ముఖ్యమంత్రి సహకారంతో కొద్ది రోజుల్లోనే అర్హులైన ప్రతి జర్నలిస్ట్ సోదరులకు సొంత ఇంటి కల నెరవేరుతుందని ఎమ్మెల్యే చంటి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు బాలశౌరి,ఈ ఎన్నికల్లో పెంట నారాయణ,ఎం.కిరణ్ ఏకగ్రీవంగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.పి.సుమన్, డి.సత్యనారాయణ ను ఉపాధ్యక్షులుగా,డి.దాస్ ను కోశాధికారి గా,10 టీవీ చాంద్ పాషాను సహాయ కార్యదర్శిగా మరో 9 మందితో ఈసీ సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఎన్నికయ్యారు.

# పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం..!!





**పేదరిక నిర్మూలన కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4ని తెరపైకి తీసుకొచ్చారు...!!**

**పేదల సంక్షేమమే చంద్రబాబు ఆశయం...**

**బంగారు కుటుంబాల భవిష్యత్తుకు భరోసా..!!**

**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్...!!!**

**జి.కొండూరు:( మార్చి 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం శాసన సభ్యులు వసంత మైలవరం పట్టణంలోని ఎస్వీ కల్యాణమండపంలో పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్ (పి-4) కార్యక్రమం ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లైవ్ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...పేదలకు సంపన్నులు సహాయం చేసేందుకు, తద్వారా పేదరికం లేని సమాజం నిర్మించాలనే ప్రధాన లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనల నుంచి ఉద్భవించిన పి-4 అనే కార్యక్రమం నేటితో ఏడాది పూర్తి అయిందని పేర్కొన్నారు.అలాగే ఎన్నారైలు సహా పేదలకు మద్దతుగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా పి-4 వేదికను వినియోగించుకోవచ్చన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న వారికి చేయూత అందించడమే పీ4 ముఖ్య ఉద్దేశమన్నారు. పి-4 కార్యక్రమంలో సంపన్నులు మరింత మంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అలాగే వికసిత భారత్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు గారు స్వర్ణాంధ్ర విజన్-2047ను రూపొందించారని అన్నారు. దీని సాధనకు అందరం సమన్వయంతో ఐకమత్యంగా కృషి చేద్దామన్నారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విజన్-2020 అమలులోకి తెస్తే చాలామంది ఎగతాళి చేశారని, ఆయన విజనరీ అంటే ఏమిటో ఇప్పుడు హైదరాబాద్ చూస్తే అర్థం అవుతుందన్నారు.అమరావతి రాజధాని అభివృద్ధితో మన ప్రాంతం ఎన్నో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిలయంగా మారుతుందన్నారు. కష్టపడి ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించి అంచెలంచెలుగా ఎదగాలని సూచించారు. సోమరితనం విడనాడి కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.అలాగే పి-4లో నమోదు చేయకుండానే తను స్వచ్ఛందంగా ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాలు, ప్రతిభ కల విద్యార్థులకు ఉపకార వేతనాలు, పాఠశాలలలో క్రీడాసామాగ్రి ఇస్తున్నట్లు వెల్లడించారు.పి-4 ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రూ.5లక్షలు తన స్వంత నిధుల నుంచి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సొమ్మును పకడ్బందీగా లబ్ధిదారుల జాబితా రూపొందించి, వారి ఆర్థిక ఎదుగుదల, ఉపాధి అవకాశాల కల్పనకు సద్వినియోగం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.బంగారు కుటుంబాలకు సాయం చేసే సంపన్న కుటుంబాల మార్గదర్శులను ఘనంగా సత్కరించారు. ఇటువంటి కార్యక్రమాలు సహాయం చేయడానికి ముందుకొచ్చేవారిలో స్ఫూర్తిని నింపుతాయని ఎమ్మెల్యే వసంత తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతలపాటి బాల కోటేశ్వరరావు (బాల) , అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం...!!

**లిఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి...!!"**




**జి.కొండూరు:( మార్చి 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలానికి చెందిన ఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో విస్సన్నపేటలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగానే ఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ..సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఎంఎన్ఆర్ ఫౌండేషన్ మరియు ప్రముఖ శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో వికాస్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరం ప్రజల్లో విశేష స్పందనను అందుకుందన్నారు.ప్రజాప్రతినిధుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 142 మందికి కంటి పరీక్షలు నిర్వహించారన్నారు.వైద్యుల బృందం అవసరాన్ని బట్టి పలు రోగులకు ఉచితంగా కండ్ల జోడులు అందించగా, మరింత చికిత్స అవసరమైన 32 మందిని శస్త్రచికిత్స కోసం ఎంపిక చేశారు. ఎంపికైన వారికి 2026 మార్చి 31న మధ్యాహ్నం 1 గంటకు శంకర కంటి ఆసుపత్రికి తరలించి శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఎంఎన్ఆర్ ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. కంటి వెలుగు ప్రతి ఒక్కరికీ అందాలి అనే లక్ష్యంతో ఇలాంటి శిబిరాలను మరింత విస్తృతంగా చేపడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వాలంటీర్లు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేసే దిశగా ఈ శిబిరం ఒక మైలురాయిగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# టీడీపీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రాజుకు అరుదయిన గౌరవం.




**టీడీపీ అవార్డు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్.**

**వారి సరసన విందు భోజనం.**

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మార్చి 30.** :1982 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకూ గత 44 సంవత్సరాలుగా టీడీపీ లో కొనసాగుతూ నియోజకవర్గం సీనియర్ నాయకునిగా పలు పార్టీ పదవులు చేపట్టి టీడీపీ అభివృద్ధికి, టీడీపీ విజయానికి పట్టుగొమ్మగా నిలిచిన పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలం కొమ్ముచిక్కాలకు చెందిన గొట్టుముక్కల సూర్యనారాయణ రాజుకు టీడీపీ లో అరుదయిన గౌరవం లభించింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి ఈ నెల 29 కి తేదీకి 44 ఏళ్ళు పూర్తి కావటం తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ సీనియర్ నాయకులలో కొందరిని సత్కరించటానికి ఎంపిక చెయ్యగా వారిలో మంత్రి వర్యులు నిమ్మల రామా నాయుడు ప్రత్తిపాదనతో పోడూరు మండలం నుండి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు ఎంపికయ్యారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా సూర్యనారాయణ రాజు సన్మానం, జ్ఞాపిక అందుకున్నారు. సన్మానం తో పాటు వారితో విందుభోజనం లో పాల్గొన్నారు.. 1981లో కొమ్ముచిక్కాల గ్రామ సర్పంచ్ గా ప్రజా ప్రతినిధిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సూర్యనారాయణ రాజు 1981 నుండి 1987 వరకు సర్పంచ్ గా కొనసాగారు. సర్పంచ్ గా కొనసాగురుండగానే ఎన్టీఆర్ 1982లో తెలుగుదేశం పార్టీ ని స్థాపించటంతో అదే సంవత్సరం ఎన్టీఆర్ సమక్షంలో ఆయన టీడీపీలో చేరారు.1988 నుండి 1995 వరకు కొమ్ముచిక్కాల గ్రామ సర్పంచ్ గా రెండవసారి ఎన్నికయ్యి పని చేశారు. 1996 నుండి 2001 వరకు కవిటం రూరల్ బ్యాంకు ప్రెసిడెంట్ గా సేవలందించిన అయన 2001 నుండి 2006 వరకు కొమ్ముచిక్కాల ఎంపీటీసీ సభ్యులుగా కొనసాగారు.పోడూరు మండల టీడీపీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పని చేసి మండలంలో పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ విజయాలకు తనదయిన శైలి లో పనిచేసి ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తల మెప్పు పొందారు.ప్రస్తుతం లంకలకోడేరు నీటి సంఘం అధ్యక్షులుగా నియమితులై రైతులకు సేవాలందిస్తున్న సూర్యనారాయణ రాజు పోడూరు మండలం టీడీపీ క్లస్టర్-1 కన్వీనర్ గా పార్టీకి సేవాలందిస్తున్నారు ఉండవల్లి లో :-సీఎం చంద్రబాబు తన నివాసం వద్ద సీనియర్ కార్యకర్తలకు ఇచ్చిన విందుకు తాను భావోద్వేగం తో సంతోషం కలిగిందని అయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు., ఏ రాజకీయ పార్టీ ఇలా సామాన్య కార్యకర్తలను గౌరవించడం ఇప్పటివరకు చూడలేదని, ఒక్క తెలుగుదేశం పార్టీకే ఈ గొప్పతనం దక్కిందని అయన పేర్కొన్నారు. ఈ సందర్బంగా పాలకొల్లు నియోజకవర్గం టీడీపీ నాయకులు కార్యకర్తలు సూర్యనారాయణ రాజును అభినందించారు.

# అగ్నిప్రమాద బాధితులకు మురళీకృష్ణంరాజు భరోసా

**గిరిజన కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేత**



**కాకినాడ జిల్లా మార్చి 30(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** నిరుపేదలకు ఆపద వస్తే అండగా నిలవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని వైఎస్సార్‌సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ నేత , నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు స్పష్టం చేశారు. సోమవారం శంఖవరం మండలం వేలంగి గ్రామపంచాయతీ పరిధిలోని ఆవెల్తి గిరిజన గ్రామంలో ఆయన పర్యటించారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ..** ఇటీవల ఆవెల్తి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో గోము చల్లయమ్మ అనే గిరిజన మహిళకు చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మురళిరాజు స్వయంగా గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.తక్షణ సహాయం కింద బాధితురాలు చల్లయమ్మకు రూ. 10,000 నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో వేలంగి సర్పంచ్ మేకల సుబ్బలక్ష్మి, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ గుత్తుత్తి నాగేశ్వరరావు, బౌవురువాక సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ, గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, పెద్దమల్లాపురం సర్పంచ్ చెంచుబాబు, నాయకులు జీడం గణేష్, నిండికుండల నారాయణమూర్తి, పూసల ఏసుబాబు ఇతర వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసీ యువ న్యాయవాదికి రంపచోడవరం బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా అరుదైన గౌరవం



**కూనవరం, మార్చి 30 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం పొట్లవాయిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువ న్యాయవాది మడివి రవితేజకు అరుదైన గౌరవం దక్కింది. రంప చోడవరం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఆయనను బార్ అసోసియేషన్ సభ్యులు అతి చిన్న వయస్సులోనే ఏకగ్రీవంగా జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా విలీన మండలాల ఆదివాసీ ప్రజానీకం, శ్రేయోభిలాషులు, సన్నిహితులు మరియు పలు రాజకీయ ప్రముఖులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థి దశ నుంచే సామాజిక చైతన్యంతో విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న రవితేజ, ఆంధ్ర యూనివర్సిటీలో బి.ఏ. ఎల్.ఎల్.బి పూర్తి చేసి న్యాయవాదిగా రంపచోడవరం కోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. తక్కువ కాలంలోనే సామాన్య ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వారికి న్యాయం అందించే న్యాయవాదిగా మంచి గుర్తింపు సంపాదించారు. విలీన మండలాల ప్రజలకు న్యాయం చేయడంలో ఆయన చూపుతున్న నిబద్ధత, సేవాభావం కారణంగానే బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించి ప్రాంతానికి కీర్తి తీసుకురావాలని, రాజకీయాలకు అతీతంగా న్యాయవాద వృత్తికి న్యాయం చేస్తూ ప్రజానీకం పక్షాన నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానము నందు సోమవారం శ్రీ అమ్మవారి వివిధ హుండీలు తెరచి లెక్కించుట



**కాకినాడ జిల్లా. తుని మండలం :** శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానము నందు సోమవారం శ్రీ అమ్మవారి వివిధ హుండీలు తెరచి లెక్కించుట జరిగినది. సదరు హుండీ లెక్కింపు నందు 35 రోజులకు గాను నగదు రూపేణ రూ. 25,12,560/-లు మరియు నాణెములు రూపేణ రూ. 2,03,599/-లు వెరసి మొత్తం రూ.27,16,159/-లు వచ్చియున్నవని మరియు బంగారం గ్రా. 11. 100 మిల్లీ గ్రాములు , వెండి 672 గ్రాములు వచ్చినవని దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ పెన్మెత్స విశ్వనాధ రాజు వారు తెలిపియున్నారు. సదరు హుండీ లెక్కింపు కార్యక్రమమునకు పర్యవేక్షణ నిమిత్తం శ్రీ జన.సురేష్ నాయుడు, సహాయ కమీషనరు, శ్రీ వీూచీ చారిటిస్, కాకినాడ వారు విచ్చేసియున్నారు. హుండీలు లెక్కింపు నందు శ్రీవారి సేవకులు, బ్యాంకు సిబ్బంది, నాయి బ్రాహ్మణులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొనియున్నారు.

## ఘనంగా శ్రీ పుష్పయాగోత్సవం





**పోడూరు, (ప్రజాజ్యోతి), - మార్చి-30 : పోడూరు** మండలం జగన్నాధపురంలో వేం చేసియున్న శ్రీ సీతారామస్వామి, అమ్మవార్ల కళ్యాణ ఐదు రోజుల మహోత్సవాల్లో భాగంగా సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దశిక రామ్మోహనరావు పద్మావతి దంపతుల ఆశీస్సులతో ముగింపు పూజల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం శ్రీ స్వామివారికి అభిషేకాలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. నిత్యవపాసన బలిహరణ, ఘనంగా పూర్ణాహుతి, చక్రస్నానం తదితర పూజాతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు శాస్త్రృత్తంగా శ్రీ పుష్పయాగోత్సవం, తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఏప్రిల్ నాల్గవ తేదీన దేవస్థానం భక్తుల ఆర్థిక సహకారముతో భారీ అన్న సమారాధనకు భారీగా ఏర్పాట్లు ఆలయ చైర్మన్ బొంతు శ్రీనివాస్ తెలిపారు. ఆలయ ఈవో వి.శ్రీనివాసరాజా ట్రస్టీలు దశిక సోమేశ్వరరావు, బాడిలంక ఏడుకొండలు, గొడుగు పార్టి శివప్రసాద్, శిరాలం సుగుణ, ప్రతివాడ వెంకట పద్మావతి, దిద్దే కమల, మామిడిశెట్టి దుర్గాభవాని, చెల్లబోయిన వాణి, ఎక్స్ ఆఫీషియో మెంబర్ అగ్నిహోత్రం శేషాచార్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### పి4 మార్గదర్శిగా గుమ్మనూరు నారాయణ స్వామి ప్రశంస పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి 30 (ప్రజా జ్యోతి):** ఎస్ కే పి ప్రభుత్వ కళాశాలలో పల్లెల నుండి వస్తున్న విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినందుకు, ప్రతి నెల సుమారు 1,50,000 ఖర్చుతో సేవలందిస్తున్నందుకు, మరియు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం ప్రతి శుక్రవారం వచ్చే గర్భిణీ మహిళల కోసం పౌష్టిక ఆహారాన్ని సొంత నిధులతో తల్లి శారదమ్మ, సతీమణి త్రివేణి అమ్మ గారి జ్ఞాపకార్థం అందిస్తున్నందుకు పి4 మార్గదర్శిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామిని గుర్తించి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆర్డీవో శ్రీనివాస్ గుమ్మనూరు నారాయణ స్వామి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

### నేడు చల్లబసాయపల్లె లో రైతు సేవ కేంద్రం, హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవం - మాజీ సర్పంచ్ సంఘన హరినాథరెడ్డి



**దువ్వూరు, మార్చి 30 ( ప్రజా జ్యోతి )** మండలంలోని చల్లభసాయపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవ కేంద్రం, హెల్త్ సెంటర్లను కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవింద్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు చల్లబసాయ పల్లె మాజీ సర్పంచ్, కాంట్రాక్టర్ సంఘన హరినాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని చల్లబసాయపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు సేవకేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్ నూతన భవనం లను మంగళవారం ఎంపీ, జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా నేడు ఉదయం 8.30 గంటలకు ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున సంబంధిత అధికారులు మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరుకావాలని హరినాథరెడ్డి తెలిపారు.



రేషన్ కార్డుదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. గోదాముల్లో భారీగా నిల్వలు పెరగడంతో, మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని ఏప్రిల్‌లోనే అందించనుంది. ఏప్రిల్ నెల మొత్తం పంపిణీ కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే గోదాముల నుంచి రేషన్ దుకాణాలకు సరఫరా ప్రారంభమైందని, ఎలాంటి అంతరాయం లేకుండా పంపిణీ చేయాలని కేంద్రం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.

# టిడిపిలో సముచిత స్థానం దక్కింది

: డీసీ చైర్మన్ సూర్యనారాయణరాజు

టిడిపిలో ప్రతిష్టకు తగిన సేవలకు గుర్తింపు

సూర్యనారాయణరాజుకి అరుదైన గౌరవం

అధినేత, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా సన్మానం

**పోడూరు, (ఆంధ్రప్రభ), - మార్చి-30 :** నా శ్వాస.. నా ధ్యాస తెలుగుదేశం పార్టీయేనని, పార్టీ ప్రారంభం నుంచి సేవకు తగిన సముచిత స్థానం దక్కటం నా పూర్వజన్మ సుకృతం అని తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, నీటిపారుదల డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల సూర్యనారాయణరాజు అన్నారు. టిడిపి 44వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నివాస గృ హంలో ఆదివారం జరిగిన సీనియర్ టీడీపీ నాయకుల సన్మానం కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం పోడూరు మండలం కొమ్ముచిక్కాలకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజును సీఎం చంద్రబాబు సన్మానించారు. తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుంచి సూర్యనారాయణరాజు పార్టీకి కార్యకర్తగా, మండల అధ్యక్షుడిగా చేసిన సేవలకు అరుదైన గౌరవం దక్కింది. ఈ సన్మాన కార్యక్రమానికి రాష్ట్రంలో 28 మందిని సీనియర్ నాయకులను ఎంపిక చేసింది. పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఒకరిని ఎంపిక చేసే క్రమంలో 44ఏళ్ల సుదీర్ఘ కాలంలో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా, కష్టకాలంలో కూడా పార్టీని దైవంగా బావించి, టీడీపీనే నమ్ముకుని ఉన్న సీనియర్ నాయకుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు పేరును రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ప్రతి పాదించి ఆయన టీడీపీకి చేసిన



సేవల నివేదికను పార్టీ ఆదిస్థానానికి పంపారు. ఈనేపథ్యంలో పార్టీ పట్ల ఉన్న గౌరవం, కృషి పట్టుదలను ప్రశంసిస్తూ గొట్టుముక్కల సూర్యనారాయణరాజుకి ఆదిస్థానం ఆహ్వానంతో అదివారం సీఎం చంద్రబాబు తన నివాసంలో జరిగే ఆత్మీయ సమావేశం లో సూర్యనారాయణరాజు పాల్గోన్నారు.. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా సీఎం చం ద్రబాబు ఆయనను సన్మానించారు. ఆనంతరం సూర్యనారాయణరాజు మంత్రి నారా లోకేష్తో కలిసి అత్మీయ విందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా సూర్యనారాయణరాజు విలేఖర్లతో మాట్లాడుతూ తాను స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీ స్థాపించి నప్పటినుంచి పార్టీకి చేసిన సేవలను గుర్తి ంచి సీఎం చంద్రబాబు తనను సన్మానించి గౌరవించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సీనియర్ నాయకుల జాబితాలో తన పేరును సూచించిన మంత్రి నిమ్మల రామానాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. గొట్టుముక్కల సూర్యనారాయణరాజు సన్మానం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# పేదరిక నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం

పీ--4 కార్యక్రమంలో ఐదు కుటుంబాలను దత్తత తీసుకున్న ..

ఎచ్చు రవికి ప్రత్యేక అభినందనలు

**కూనవరం, మార్చి 30 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పీ--4 (పూర్తి పేదరికం నిర్మూలన) కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం కూనవరం మండలంలో విశేష ఫలితాలను అందిస్తోంది. ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేట్ వ్యక్తులు భాగస్వామ్యంతో పూర్తి పేదరిక నిర్మూలన సాధించాలన్న ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు కూనవరం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు ఎచ్చు రవి ముందుకు వచ్చి ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం విశేషం. ఇందులో భాగంగా నాచుపల్లి వెంకట దుర్గ, నాచుపల్లి భాస్కర్ కుటుంబాలతో పాటు మరికొన్ని కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థికాభివృద్ధి రంగాల్లో తన వంతు సహకారం అందిస్తున్నారు. దత్తత తీసుకున్న కుటుంబాల పిల్లలకు విద్యా సహాయం, వైద్య అవసరాలకు ఆర్థిక తోడ్పాటు, ఉపాధి అవకాశాల కల్పన వంటి పలు కార్యక్ర మాలు చేపట్టి కుటుంబాల జీవనో పాధిని మెరుగుపర్చే ందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యల వల్ల కూనవరం మండలం పీ--4 అమలులో రంపచోడవరం నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలవడం గమ నార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఎచ్చు రవిని ప్రత్యేకంగా అభిన ందిస్తూ, సమాజంలో ఉన్న సామర్థ్యవంతులు ఇలాగే ముందుకు వచ్చి పేద కుటుంబాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలనలో



ప్రజల భాగస్వామ్యం పెరిగితే రాష్ట్రం సమగ్రాభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని స్థానిక ప్రజలు అభిప్రాయపడ్డారు.

## అర్జీలు సత్వరమే పరిష్కరించాలి



- తహసీల్దార్ సంజీవ రెడ్డి

**దువ్వూరు, మార్చి 30 ( ప్రజా జ్యోతి )** మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమస్యలను అర్జీలు వేగవంతంగా పరిష్కరించాలని దువ్వూరు తహసీల్దార్ సంజీవ రెడ్డి అధికారులకు సూచించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల మండల అధికారులు అధికారులకు నిర్ణిత సమయంలో పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్దం బాధ్యతుని పరామర్శించిన కాటసాని



**బనగానపల్లె ప్రతినిధి( అవుకు) ప్రజా జ్యోతి మార్చి = 30 :** అవుకు మండలం నిచ్చెనమెట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు చెన్నప్ప కు సంబంధించిన శెనగపొట్టు వాము ను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో గడ్డివాము కాలిపోవడంతో విషయాన్ని తెలుసుకొని గ్రామానికి వెళ్లి చెన్నప్ప ను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి ,అవుకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి,గ్రామాల్లో అందరూ కలిసి మెలిసి ఉండాలని గ్రామ సభ నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

# దళిత క్రైస్తవులకు ప్రభుత్వం ఎస్సి హోదా కల్పించాలి

**బుట్టాయగూడెం మార్చి30(ప్రజాజ్యోతి):-** దళిత క్రైస్తవులకుఎస్సి హోదా కల్పించాలని మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సోమవారం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పలివెల దావీదు అధ్యక్షతన బుట్టాయగూడెంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ సభ్యులు మాట్లాడుతూ అనేక మంది మతోన్మాదులు ఎస్సి ఎస్టిలు ప్రార్థనకు వెళ్ళితే వారికి ఉన్న రిజర్వేషన్లు తెసివేయిస్తామని ఆ కులము నుండి వెలివేయిస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.అసలు కులానికి మతానికి సంబంధం లేదని ఈ విషయంలో ప్రజలు భయపడవద్దని వారు అన్నారు.అలాగే ప్రభుత్వం దళిత క్రిస్టియన్లకు ఎస్సి హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామాలలో మత విద్వేషాలను కలిగించి ప్రార్ధనలకు వెళ్ళుచున్న వారిని హింసించుచున్న వారిపై చర్యలు తీసుకొని ప్రార్థనలకు వెళ్ళుచున్న వారికి రక్షణ కలిగించాలని కోరారు.పాస్టర్ ఫెలోషిప్ డిమాండ్ కు న్యూడెమోక్రసి పార్టీ నాయకులు తగరం బాబూరావు,కారం రాఘవ,వినోద్ మద్దతు తెలిపారు.ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు మడి జోసెఫ్,కనిపే జార్జిముల్లర్,గౌవరవ



అధ్యక్షులు డా.టి పాల్ కార్యదర్శి కె దానియేలు,ఉపాధ్యక్షులు గొడ్డు యోసేపుఉపకార్యదర్శి పులపాకుల కుమార్ పాల్,యేసుపాదం,బషీర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమరానికి సిద్ధమైన వైకాపా ప్రతినిధులు








- కూటమి ప్రభుత్వం పై పోర్టుకు పోదాం పదండి సభలో మండిపడ్డ నేతలు
- టీడీపీని తరిమికొడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
- వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం చేయడం సరికాదు
- మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ
- కూటమి అధికారంలోకి వచ్చాక జిల్లా అభివృద్ధికి ఏం చేశారు
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన కేంద్ర ,రాష్ట్ర మంత్రి ,నియోజకవర్గ శాసన సభ్యులు
- కూటమి ఎమ్మెల్యేల దుర్మార్గాలు చూస్తుంటే సిగ్గేస్తుంది
- మూలపేట పోర్టును తామే తెచ్చామనడం దారుణం
- రీల్స్ కే పరిమితమైన కేంద్రమంత్రి
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం
- దశాబ్దాల ప్రజల కలను నిజం చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి
- ఉత్తరాంధ్ర ప్రజలను కేవలం చంద్రబాబు ఓటు బ్యాంకుగా చూశారు
- మూలపేట పోర్టు ,భోగాపురం ఎయిర్ పోర్టు ,ఉద్దానం కిడ్నీ సెంటర్ నిర్మించింది జగన్మోహన్ రెడ్డి
- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

**టెక్కలి ,ప్రజాజ్యోతి న్యూస్ :**సంతబొమ్మాళి మండలం మండలం నౌపాడ మూడురోడ్ల జంక్షన్ వద్ద టెక్కలి నియోజకవర్గ సమన్వయ కర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ సమక్షమ్ లో నిర్వహించిన మన మూలపేట పోర్టు పోదాం రండి కార్యక్రమంలో మాజీ మంత్రులు కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స సత్యన్నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి లేని ప్రభుత్వమని ,వెనుకబడిన ప్రాంతాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర సంపదతో పాటు అప్పులు తెచ్చిన డబ్బంతా అమరావతికి ఖర్చు చేస్తున్నారని , వెనుకబడిన తరగతుల అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేశారని విస్మరించారన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చంద్రబాబు ఏనాడు కృషి చేయలేదన్నారు. కూటమి ఎమ్మెల్యేల దుర్మార్గాలు చూస్తుంటే సిగ్గేస్తుందన్నారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లా అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు.మూలపేట పోర్టు తామే తెచ్చామని కేంద్రమంత్రి చెప్పుకోవడం దానికి రాష్ట్ర మంత్రి తామే నిర్మించామనడం దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. మూలపేట ప్రాంత అభివృద్ధి కేవలం ఈ ప్రాంత అభివృద్ధి మాత్రమే కాదని అది రాష్ట్ర అభివృద్ది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని , దశాబ్దాల ఉత్తరాంధ్ర ప్రజల కలను నిజం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలను చంద్రబాబు కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే చూశారన్నారు. వైకాపా హయాంలో భోగాపురం పోర్టు నిర్మాణం ప్రారంభించామని ,అలాగే మూలపేట పోర్టు ,పలాస కిడ్నీ పరిశోధన కేంద్రం , ఉద్దానం నీటి ప్రాజెక్టు పూర్తి చేస్తే అక్కడికి కేంద్రమంత్రి వెళ్ళి కేంద్రమంత్రి తామే తెచ్చుమనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కో -ఆర్డినేటర్ బూడి ముత్యాల నాయుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, పీడిక రాజన్నదొర , కురసాల కన్నబాబు, సీదిరి అప్పలరాజు, గుడివాడ అమర్నాథ్, పి. బాలరాజు, విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస్ ,వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్), రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ,విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కేకే రాజు, మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్ , అనకాపల్లి పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, ఎమ్మెల్సీలు విశ్వేశ్వరరాజు, మత్సలింగం, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి , పాలవలస విక్రాంత్, నర్తు రామారావు, కుంబా రవిబాబు, టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్, జిల్లా పరిషత్ చైర్మన్లు పిరియా విజయలక్ష్మి, జల్లపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యేలు, నియోజవర్గ సమన్వయకర్తలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్న ఎమ్మెల్యే
- పార్టీ కేడర్ హాజరు కావాలి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలంలో నేడు మంగళవారం నాడు రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పర్యటించనున్నారని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు మండలం లైదాం గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనున్నారన్నారు. అనంతరం ఏ.ఏం.సి వారి సౌజన్యంతో పశు వైద్య శిభిరం తో పాటు ఉదయం 10 గంటలకు తండ్యాం గ్రామంలో బీటీ ,సీసీ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనున్నారన్నారు. అనంతరం పొందూరు సి. హెచ్.సి నందు జరుగు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. వీటితోపాటు డి.ఎం.ఎస్.ఎల్ సహకారంతో టీబీ పేషెంట్లకు పౌష్టికాహారం పంపిణీ , మధ్యాహ్నం 1 గంటకు గారపేట నందు వీవ రోడ్డు శంకుస్థాపన ,గోరింట గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభంతో పాటు తాడివలస లో పంచాయతీ భవనం , సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## సైనికులకు న్యాయం సులభంగా అందాలి

దేశ సైనికుల గురించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనికులను వారి చట్టపరమైన హక్కుల కోసం సరిహద్దుల్లో ఒకటి, స్వదేశంలో మరొకటి, ఇలా ఒకేసారి రెండు యుద్ధాలు చేసేలా దేశం బలవంతం చేయకూడదని అన్నారు. సైనికులకు మెరుగైన న్యాయ సదుపాయం కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రపాలిత ప్రాంతం లేహ్ జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ సూర్యకాంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. న్యాయవ్యవస్థకు, సాయుధ దళాలకు మధ్య ఉన్న పరస్పర సహకార సంబంధాన్ని సీజేఐ సూర్యకాంత్ ప్రముఖంగా ప్రస్తావించారు. న్యాయస్థానాలు రాజ్యాంగ విలువలను కాపాడుతుండగా, ఆ ఆదర్శాలు నిలబడటానికి అవసరమైన పరిస్థితులను సైనికులే సృష్టిస్తారని పేర్కొన్నారు. అలాగే 1962 నాటి రెజాంగ్ లా యుద్ధాన్ని సైతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రస్తావించారు. మేజర్ శైతాన్ సింగ్ భాటి, 13 కుమావోన్ రెజిమెంట్‌కు చెందిన చార్లీ కంపెనీలోని 114 మంది సైనికుల త్యాగాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. “రాజ్యాంగం హక్కులు, గౌరవం, సమానత్వం, న్యాయం గురించి మాట్లాడినప్పటికీ, దేశ ప్రజల కోసం ఆ వాగ్దానాలు నిలబడగలిగే పరిస్థితులను కల్పించిన పూర్తి ఘనత సైనికులకే దక్కుతుంది. ఒక దేశం తన సార్వభౌమత్వాన్ని, స్థిరత్వాన్ని, శాంతిని కాపాడుకోలేకపోతే, ఆ దేశం స్వేచ్ఛ, న్యాయం గురించి అర్థవంతంగా మాట్లాడలేదు. సైనికుల భూ వివాదాన్ని కూడా ఎదుర్కోవచ్చు. ఒక మాజీ సైనికుడు సర్వీసు లేదా సంక్షేమ హక్కుల కోసం ఇబ్బందులు పడొచ్చు. ఒక కుటుంబం పింఛనుకు సంబంధించిన జాప్యాలు, గృహ సమస్యలు, వైవాహిక కలహాలు సంబంధిత వ్యవహారాల్లో అధికార యంత్రాంగం ఉదాసీనతతో వ్యవహరించొచ్చు. దేశం తన సైనికులను ఒకేసారి రెండు యుద్ధాలు చేసే స్థితిలో ఎన్నడూ ఉంచకూడదు. చట్టం సైనికుడి వద్దకే వెళ్లాలి. ఎందుకంటే సైనికుడు ఎల్లప్పుడూ చట్టం వద్దకు వెళ్లలేడు. సైనికులకు న్యాయం సులభంగా అందాలి” అని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

**‘దేశాన్ని కాపాడేవారికి న్యాయ సహాయం అందించాలి’**

ఇది కేవలం సైనికుల సానుభూతికి సంబంధించిన విషయం మాత్రమే కాదని, ఒక రాజ్యాంగ విధి అని సీజేఐ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. దేశ సమగ్రతను కాపాడే వారికి ప్రభుత్వ సంస్థలు సకాలంలో న్యాయ సహాయం అందించాలని పేర్కొన్నారు. అలా చేయలేకపోతే ప్రభుత్వ సంస్థలు తమ నైతిక, రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైనట్లేనని అభిప్రాయపడ్డారు. తాను నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (చీూూూూ) కార్యనిర్వాహక అధిపతిగా ఉన్నప్పుడు రక్షణ సిబ్బంది, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, పారామిలిటరీ దళాలు, సీఏపీఎఫ్ సభ్యులకు ఉచిత న్యాయ సహాయం, తోడ్పాటు,

# నక్సలిజం దాదాపు అంతమైంది

ఆయుధాలను చేపట్టే వారిని కేంద్ర ప్రభుత్వం వదిలిపెట్టబోదని కేంద్రహోంశాఖమంత్రి అమిత్ షా హెచ్చరించారు. నక్సల్స్ అందరూ ఆయుధాలు వీడి జనజీవనంలో కలవాల్సిందేనని తేల్చిచెప్పారు. నక్సలిజం నిర్మూలనపై లోక్‌సభలో ప్రసంగించిన కేంద్ర హోం మంత్రి బస్తర్‌లో నక్సలిజం దాదాపు అంతమైందని తెలిపారు. బస్తర్‌లో ప్రతి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేశామన్న అమిత్ షా, తెలంగాణలో అనేకమంది నక్సల్స్ నేతలు లొంగిపోయారని గుర్తు చేశారు. నక్సల్స్ రహిత దేశంగా భారత్‌ను మార్చామని అమిత్ షా వెల్లడించారు. కాంగ్రెస్ 60 ఏళ్లు అధికారంలో ఉన్నా ఆదివాసీల జీవితాల్లో మార్పు రాలేదని విమర్శించారు. ఎన్?డీఏ వచ్చాకే ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో రోడ్లు, తాగునీ రు, విద్యుత్ సౌకర్యాలు వంటి మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. గిరిజన యువకులకు ఉపాధి కల్పించామని చెప్పారు. నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా తమకు అండగా నిలిచారని వివరించారు. ఎందరో భద్రతా సిబ్బందిని నక్సలైట్లు పొట్టనపెట్టుకున్నారన్న అమిత్ షా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.

**ప్రాణాలు తీసే హక్కు నక్సల్స్‌కు ఎక్కడిది?**

మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం, రాజ్యాంగాన్ని స్వీకరించాం. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయి? ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదని నక్సల్స్ గ్రహించాలి. స్కూళ్లు, బ్యాంకులు, ఆస్పత్రులు తగులబెట్టేవారి వల్ల అభివృద్ధి ఎలా సాధ్యం? ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెందింది. ఇందిరాగాంధీ వల్లే మావోయిస్టు పార్టీ అన్ని ప్రాంతాలకూ విస్తరించింది. సైనిక బలగాలు, పోలీసులు, స్టేషన్లపై దాడి చేసి వాళ్లు ఆయుధాలు దోచుకెళ్లారు. నక్సల్స్ వద్ద ఉన్న వాటిలో 52 శాతం ఆయుధాలు పోలీసుల నుంచి దోచుకెళ్లినవేనని అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధి గురించే ఆలోచిస్తున్నారని, అయితే మావోయిస్టుల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదని, వారు ఉనికి కోసమే పోరాడుతున్నారని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలైట్లను భగత్‌సింగ్, బిర్సాముండా వంటివారితో పోల్చకూడదన్న ఆయన, ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారని, వారికి ఆదర్శం భారతీయులెవరూ కాదని, వారికి మావో ఆదర్శమని అమిత్ షా అన్నారు. ఆయుధాలు చేతుల్లోకి తీసుకోవడం ఏ సమస్యకూ పరిష్కారం కాదని అమిత్ షా స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల నుంచే నక్సలిజం అభివృద్ధి చెం దిందని ఆరోపించారు. ఆయుధాలు చేపట్టి ప్రజల ప్రాణాలు తీయాలని ఏ సిద్ధాంతాలు చెప్పాయని అమిత్ షా నిలదీశారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరా డుతున్నామంటూనే సాయుధ ఉద్యమాలను సమర్థిస్తున్న వారిని నేనొక్కటే అడుగుతున్నాను. మీరు రాజ్యాంగాన్ని గౌర విస్తారా? లేదా? ఎవరికైనా అన్యాయం జరిగితే దానికి పరిష్కా రం మన రాజ్యాంగంలో ఉంది. న్యాయస్థానాలు, శాసనస భలు, జిల్లా పరిషత్తులు, తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. ఈ వ్యవస్థను పూర్తిగా తిరస్కరించి ఆయుధాలను చేతుల్లోకి తీసుకుంటారా? ఎవరైతే వామపక్ష భావాజలాన్ని సమర్థిస్తున్నారో వాళ్లకు ఓ విషయం చెప్పాలనుకుంటున్నాను. సాయుధ పోరాటాలు చేసే రోజులు పోయాయి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరైనా ఆయుధాలు పట్టుకుంటే వాళ్లని వదిలిపెట్టం. ఇటువంటి ప్రవర్తనను ఎంతమాత్రం సహించేది లేదు.

**చిన్న పిల్లలకు తుపాకులు**

నక్సల్స్ చిన్నపిల్లలకు తుపాకులు, ఆయుధ సామగ్రి ఇచ్చారని, ఏజెన్సీ ప్రాంతాల యువతీయువకుల జీవితాలను వారు నాశనం అమిత్ షా ఆరోపించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని, అందుకు కారణం విద్య, వైద్య, మౌలిక వసతులను నక్సల్స్ ధ్వంసం చేయడమే కారణమని పేర్కొన్నారు. రోడ్లు, విద్యుత్ లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయని ఆయన ప్రశ్నించారు.

**చర్చల ద్వారానే పరిష్కారం**

దేనికైనా చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని, తుపాకులతో కాదని అమిత్? షా హితవుపలికారు. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు. మరి హింసను ఎలా సమర్థిస్తారు? కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగింది. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుమార్లు కోరాం. లొంగిపోయిన నక్సల్స్‌కు పునరావాసం, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం. కానీ నక్సల్స్? పలుచోట్ల రైలు బోగీలు తగలబెట్టారు. ప్రజల నుంచి డబ్బు వసూలు చేశారు. అంతేకాదు ప్రభుత్వ పథకాల అమలును కూడా నక్సలైట్లు అడ్డుకున్నారు. నక్సలిజం అభివృద్ధి కోసం రాలేదు. వామపక్ష భావజాల వ్యాప్తి కోసం వచ్చింది. నక్సలిజాన్ని రూపుమాపిన ఘనత కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలదే. మావోయిస్టు పార్టీ చైనా నుంచి వచ్చింది. చైనా నుంచి వచ్చిన పార్టీకి ఇక్కడి ప్రజల సమస్యలు ఎలా తెలుస్తాయి? మావోయిస్టు పార్టీ సిద్ధాంతం దేశాభివృద్ధి కాదు. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయడమే వారి సిద్ధాంతం. మావోయిస్టు పార్టీ మూల సిద్ధాంతాలు దారుణంగా ఉంటాయి.

**ఎందుకు ఇన్ని వామపక్ష పార్టీలు?**

‘మేం వచ్చిన 12 ఏళ్లలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. రష్యాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక ఇండియాలో సీపీఐ ఏర్పడింది. సీపీఐ ఏర్పాటు వెనుక రష్యా కమ్యూనిస్టుల హస్తం ఉందన్న వాదన ఉంది. కమ్యూనిస్టులు ఆంగ్లేయులను కూడా సమర్థించారు. సీపీఐ ఉన్నాక మళ్లీ సీపీఐ (ఎం) ఎందుకు ఏర్పడింది? సీపీఐ, సీపీఎం తర్వాత మళ్లీ మావోయిస్టు పార్టీ ఎందుకు ఏర్పాటైంది? 2004లో కొన్ని కమ్యూనిస్టు గ్రూపులు ఏకమై మావోయిస్టు పార్టీ ఏర్పడింది. అయితే నక్సల్స్‌ను సమర్థించేవారికి మానవత్వమే లేదు. నక్సల్స్ లక్షలమంది తల్లులకు గర్భశోకం కలిగించారు’ అని అమిత్? షా అన్నారు.

**అంతా కాంగ్రెస్ వల్లే!**

‘పేదలకు, పిల్లలకు ఆయుధాలు ఇచ్చినవారు మనుషులే కాదు. సల్వాజుడుం పేరుతో కాంగ్రెస్ పార్టీ అనేక దారుణాలు చేసింది. న్యాయమూర్తిగా పనిచేసిన సుదర్శనరెడ్డి తీర్పును ఖండిస్తున్నాం. జడ్జిలు తమ వ్యక్తిగత సిద్ధాంతాలను వృత్తిలో జోడించకూడదు. మేం వచ్చాక ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ టవర్లు నిర్మించాం. గిరిజన ప్రాంతాల్లో బ్యాంకులు, పోస్టాఫీసులు ఏర్పాటు చేశాం. ఏజెన్సీ ప్రాంతాల్లో ఏకలవ్య పాఠశాలలు, ఐటీఐలు, విద్యాలయాలు, ఆస్పత్రులు నిర్మించాం. ఏజెన్సీ ప్రాంతాల్లోని మౌలిక వసతుల కల్పనకు రూ.4 వేల కోట్లు ఖర్చు చేశాం’ అని అమిత్? షా పేర్కొన్నారు.

## ఏప్రిల్ 1 నుంచి జనగణన

దేశవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి జనగణన–2027 ప్రక్రియ మొదటి దశ ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా హౌజ్ లిస్టింగ్ – హౌజింగ్ సెన్సస్ (ూూూ)ను నిర్వహించనున్నారు. వివాహం చేసుకోకుండా చాలాకాలంగా కలిసి ఉంటున్న జంటలను ఇకపై ఒకే కుటుంబంగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. సహ జీవన జంటలను పెళ్లయిన దంపతులలాగే పరిగణించాలని డిసైడ్ చేసింది. ఈ మేరకు జనగణన నిబంధనల్లో కీలక మార్పులు చేశారు. తొలిసారిగా ప్రజలకు స్వయంగా తమ వివరాలను సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని ఇచ్చారు. ఈ క్రమంలో ప్రజల సందేహాలను తీర్చేందుకు తరుచుగా అడిగే 33 ప్రశ్నల సమాధానాలను ఆ పోర్టల్‌లో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(ఆర్‌జీఐ) పొందుపర్చింది. హౌజ్ లిస్టింగ్ – హౌజింగ్ సెన్సస్ సందర్భంగా ఈ 33 ప్రశ్నలనే ప్రజలను ఎన్యుమరేటర్లు అడగనున్నారు.

**జనగణనలో ప్రజలిచ్చే సమాచారాన్ని ఎవ్వరికీ ఇవ్వం : ఆర్‌జీఐ**

ఈ సందర్భంగా సోమవారం రోజు విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ కీలక వివరాలను వెల్లడించారు. జనగణన చట్టం (సెన్సస్ యాక్ట్)లోని సెక్షన్ –15 అనేది అత్యంత కీలకమైందని, దీని ప్రకారం జనగణన వేళ ప్రజలు అందించే సమాచారాన్ని విశ్వసనీయమైనదిగా పరిగణిస్తామని ఆయన తెలిపారు.

## నామినేషన్లు దాఖలు చేసిన స్టాలిన్, విజయ్

తమిళనాడు ముఖ్యమంత్రి, ణవీఖ అధినేత వీఖ స్టాలిన్ చెన్నైలోని కొళత్తూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. నామ పత్రాలు దాఖలు చేసే సమయంలో ఆయన వెంట పార్టీ కీలక నేతలు ఉన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత స్టాలిన్ రోడ్ షో నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా కొళత్తూర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఒక పుస్తకాన్ని విడుదల చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తన సొంత నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు ముఖ్యమంత్రి స్టాలిన్?. ఒకవైపు పరిపాలన వ్యవహారాలు చూస్తూనే, మరోవైపు పార్టీని గెలిపించే బాధ్యతను భుజాన వేసుకున్నారు. అయితే, కొళత్తూర్ నుంచి స్టాలిన్ నామినేషన్ వేయడం ఇది నాలుగోసారి. గతంలో మూడు సార్లు ఈ నియోజకవర్గం నుంచి బరిలో దిగి ఘన విజయం సాధించారు ముఖ్యమంత్రి స్టాలిన్. నామినేషన్ అనంతరం మాట్లాడిన స్టాలిన్, కొళత్తూర్ ప్రజలు తనకు వరుసగా నాలుగోసారి అఖండ విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు భారీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇదివరకు జరిగిన ఎన్నికలతో పోలిస్తే తమకు ఈ సారి ప్రజల్లో అపారమైన మద్దతు కనిపిస్తోందని స్టాలిన్? పేర్కొన్నారు. ‘ఈసారి విజయం చాలా గొప్పగా ఉంటుంది. దిల్లీకి తమిళనాడు ఎదురు నిలుస్తుంది’ అని స్టాలిన్ వ్యాఖ్యానించారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,